Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 181 విశాఖపట్నం, 30 ఏప్రిల్ 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రోజుకు 3,500 కి.మీ.. నాలుగు సభలు

### ప్రధాని మోది విస్తృత ప్రచారం



దేశంలో ఓవైపు సార్వత్రిక ఎన్నికల ప్రచార వేడి పెరిగింది. మరోవైపు భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. చాలా రాష్ట్రాల్లో 41 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయితే.. వీటన్నింటినీ లెక్క చేయకుండా అగ్ర నేతలు తమ పర్యటనలు, ప్రచార ర్యాలీలను కొనసాగిస్తున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ అయితే.. మండే ఎండల్లోనూ సుడిగాలి పర్యటనలతో అన్ని ప్రాంతాలను చుట్టేస్తున్నారు. తన ప్రసంగాలతో ప్రజలను ఆకట్టుకుంటూ, కార్యకర్తల్లో జోష్ నింపుతూ మోదీ తన పర్యటనలు కొనసాగిస్తున్నారు. ఇంత వేడి వాతావరణంలోను ప్రధాని మోదీ ప్రతిరోజు దాదాపు 3,500 కి.మీ. తిరిగేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఇందులో రోజుకు 4 సభలు ఉండేలా చూసుకున్నారు.

ప్రచారంలో భాగంగా సోమవారం కర్ణాటకలో బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత మహారాష్ట్రలో నాలుగు సభలకు హాజరవుతారు. మొత్తం 3,650 కి.మీ. పర్యటిస్తారు. ఇందులో పుణెలో ఒక్కచోటే సాయంత్రం మీటింగ్ ఉండగా.. మిగతావన్నీ మధ్యాహ్నామే కొనసాగనున్నాయి.

ఆదివారం కర్ణాటకలో ప్రధాని నాలుగు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బెళగావి, ఉత్తర కన్నడ,

(మిగతా 2లో)

## చందనోత్సవ ఏర్పాట్లపై జివిఎంసి కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి (సింహాచలం) చందనోత్సవం కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు కలుగకుండా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని ఆయన తన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో మే 10వ తేదీన జరుగబోయే చందనోత్సవ కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మే 10వ తేదిన జరిగే శ్రీ వరాహ



లక్ష్మీనరసింహస్వామి చందనో త్సవ కార్యక్రమానికి లక్షలాదిమంది భక్తులు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు కలుగ కుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించి విధులు వారీ గా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు, వీధి కుక్కలు, పందులు, పశువులు సంచరించకుం డా చర్యలు చేపట్టాలని, ఈగలు

(మిగతా 2లో)

## సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకివ్వరు?: చంద్రబాబు

గూడూరు: వైకాపా కుట్రలు, కుతంత్రాల్లో అధికారులు కూడా భాగస్వామ్యం కావడం దురదృష్టకరమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. పింఛన్ల నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామంటున్నారని.. మండుటెండల్లో వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పడం సబబా అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లా గూడూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లు ఇవ్వాలని తాము గట్టిగా డిమాండ్ చేశామని



చంద్రబాబు గుర్తుచేశారు. ప్రభుత్వ సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకు ఇవ్వలేకపోతున్నారని

(మిగతా 2లో)

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) ప్రకటన వెలువరించింది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో అభ్యర్థులు ముమ్మరంగా దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసే పనిలో పడ్డారు. ఈ ఏడాది రెండు సార్లు నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌లో పరీక్షలలో నిర్ణీత కటాఫ్ పర్సంటైల్ సాధించిన అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. మే



7వ తేదీతో దరఖాస్తులు ముగుస్తాయి. చివరి తేదీ వరకు నిరీక్షించకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీయే సూచించింది. మే 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరణకు అవకాశం ఉంటుంది.

కాగా తొలుత నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 21 నుంచి 30 వరకు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరగవల్సి ఉంది. అయితే కొన్ని కారణాల రిత్యా షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఐఐటీ- మద్రాస్ ప్రకటించింది. అయితే పరీక్ష తేదీలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. తొలుత ప్రకటించిన విధంగానే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్ష మే 26వ తేదీన యథావిథిగా నిర్వహించనున్నారు. ఈ పరీక్ష రాసేందుకు 2.5 లక్షల మందికి మాత్రమే అర్హత ఉంటుంది. జేఈఈ మెయిన్ సెషన్

(మిగతా 2లో)

## వైకాపా ఫ్యాన్ రెక్కలు ఊడిపోయాయి.. కూటమిదే విజయం: పవన్‌కల్యాణ్



పిఠాపురం: వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వనని ముందు నుంచే చెబుతున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. గొల్లప్రోలు మండలం చందుర్తి కూడలి నుంచి వన్నెపూడి కూడలి వరకు పవన్ ర్యాలీ కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలోని కొన్ని పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. కేంద్రం సహకారం లేకుండా కొన్ని పనులు సాధ్యం కావు. వైకాపా ఫ్యాన్ రెక్కలు ఊడిపోయాయి. ఆ పార్టీ ఓటమి ఖాయం.. ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుంది. నీటి సమస్య లేకుండా ఉండాలంటే ప్రాజెక్టులు పూర్తి కావాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున జనసేన, తెదేపా, భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడవరంలో సింహ గర్జన

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మూడుసార్లు సీఎంగా గెలిచిన చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలుగా సీఎం పదవిలో ఉన్న చంద్రబాబు నాయుడు జన్మభూమి కమిటీలకు సర్వహక్కులు కల్పించి పేదల భవిష్యత్తు ఆడుకున్నారని తెలిపారు దీన్ని గుర్తు పెట్టుకొని కేవలం రెండు వారాల్లో జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యేలు ఎంపీలు ఎన్నికలు మాత్రమే కాదని ఓటు వేసి గెలిపించుకున్న రాబోయే ఐదు సంవత్సరాల రోజుల్లో మీ ఇంటింటి అభివృద్ధి మీ కుటుంబాల భవిష్యత్తులను పేదల తలరాతలను నిర్ణయించి బోయ ఎన్నికలుగా ఈ విషయం ప్రతి అక్క చెల్లెలు ప్రతి అన్నదమ్ములు గుర్తుపెట్టుకోవాలని కోరారు. ఈ ఎన్నికలలో జగన్ ఓటు వేస్తే. పథకాలన్నీ కొనసాగింపు అని. అదే చంద్రబాబు నాయుడు కు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు అని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు నమ్ముకుంటే. మళ్లీ మోసపోవాల్సిందే అని ఇది గత చరిత్రలో ఉన్న సత్యమని గుర్తు చేశారు మళ్లీ మోసం చేసి హామీలతో మేనిఫెస్టల్ ముందుకు వస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాలని కోరారు మన చోడవరంలో ప్రతి ఇంటింటా భవిష్యత్తును రక్షించుకోవడానికి మీరంతా సిద్ధమేనా అని అడిగారు అదే చంద్రబాబు నాయుడు 2000 ఎన్నికల



హామీల్లో బాబు వస్తే జాబు గ్యారెంటీ అని ఇంటికో ఉద్యోగం అని అన్నారు జాబు ఇవ్వకపోతే నిరుద్యోగం వృత్తి కింద నెలకి 2000 ఇస్తానన్న హామీ ఇచ్చారని అంటే ఐదు సంవత్సరాలకి 1,20,000 ఏమైందని అని అడిగారు రైతు రుణమాఫీ అని 87612 కోట్లు మొదటి సంతకం తోనే చేస్తానన్నారు ఆ విషయం ఏమైందని అని అడిగారు ఇదే చోడవరం నియోజకవర్గం లో షుగర్ ఫ్యాక్టరీ చంద్రబాబు నాయుడు హయాంలో ఎలా ఉండేది ఇప్పుడు ఎలా మారిందో మీకు తెలుసు.


(మిగతా 2లో)

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు




అమరావతి: ఏపీ, తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. తిరుపతి అసెంబ్లీ స్థానంలో అత్యధికంగా 46 మంది, నగరిలో అత్యల్పంగా ఆరుగులు అభ్యర్థులు బరిలో నిలిచారు. కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబు సహా 13 మంది పోటీలో ఉన్నారు. మంగళగిరిలో లోకేశ్ సహా 40 మంది, పులివెందులలో జగన్ సహా 27 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఏపీలోని 175 శాసనసభ నియోజకవర్గాలకు మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు గానూ 625 నామినేషన్లు నమోదయ్యాయి. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## చంద్రబాబుపై విజయసాయి నేరారోపణలు



చంద్రబాబులో ద్వేషం, కసి, అసూయ బుసలు కొడుతున్నాయని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పటికే రెండుసార్లు జగన్ ను అంతం చేయించేందుకు హత్యాయత్నాలు చేయించిన బాబు ఇప్పుడు తనే స్వయంగా "నిన్ను చంపితే ఏమవుతుంది జగన్" అంటూ బెదిరిస్తున్నాడని ఆరోపించారు.

తన రాజకీయ జీవితం పరిసమాప్తం అవుతోందన్న ఆక్రోశంతో కడుపులోని మంటను బయటపెట్టుకుంటున్నాడని విమర్శించారు. జగన్ కు ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు నీ మనసులోని కోరిక నెరవేరదు బాబూ అంటూ విజయసాయి ట్వీట్ చేశారు.

## హీరో చిరంజీవికి వంగా గీత కితాబు : తనకే మద్దతట

ఏపీలో ఎన్నికల్లో ఈసారి అందరి దృష్టి పిఠాపురంపై ఉందంటే అతిశయోక్తి కాదు. గత ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోయిన జనసేనాని పవన్ కల్యాణ్, ఈసారి కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి బరిలో దిగుతున్నారు. ఆయనపై వైసీపీ అభ్యర్థిగా ఎంపీ వంగా గీత పోటీ చేస్తున్నారు.

వంగా గీత తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వంగా గీత గారు మా పార్టీలోకి వస్తే బాగుంటుంది అని పవన్ కల్యాణ్ అనడంపై స్పందించారు.

పవన్ కల్యాణ్ పెద్దగా ఆలోచించకుండా ఆ మాట అనుంటారని వంగా గీత పేర్కొన్నారు. "నేను వైసీపీ అభ్యర్థిగా ఎంపిక కాకముందు ఆయన ఆ మాట అనుంటే వేరేగా ఉండేది. కానీ ఇప్పుడు నేను వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఆయన కూడా ఒక పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. అలా అనకూడదని కూడా పాపం ఆయనకు తెలియదు. దీన్ని నేను స్పోర్టివ్ గా తీసుకుంటున్నాను" అని వంగా గీత తెలిపారు.

ఇక మే 5న మెగాస్టార్ చిరంజీవి పిఠాపురం వచ్చి పవన్ కల్యాణ్ తరపున ప్రచారం చేస్తారంటూ వస్తున్న కథనాలపైనా వంగా గీత స్పందించారు. "మెగాస్టార్ చిరంజీవి అన్నయ్య గారు పిఠాపురం వస్తారని నేను



అనుకోవడం లేదు. ఒకవేళ ఆయన పిఠాపురం వచ్చినా వంగా గీతను ఓడించమని చెప్పరు. నాకు ఆ నమ్మకం ఉంది.

ఎందుకంటే, గతంలో నేను ఆయనతో కలిసి పనిచేశాను. అంతకుముందు నేను ఏ క్యాడర్ లో ఉన్నా, అభిమానిగా ఆయనకు వద్దకు వెళ్లి రక్తదానం చేశాను. చిరంజీవి గారికి పవన్ కల్యాణ్ రక్తం పంచుకుపుట్టిన తమ్ముడు అయితే, చిరంజీవి గారి ఆశయాల కోసం రక్తం పంచి ఇచ్చిన చెల్లెల్ని నేను.

చిరంజీవి అనుకోకుండా పార్టీ పెట్టడం, ఆ పార్టీలోకి నేను వెళ్లడం జరిగాయి. 295 మందిలో 18 మంది నెగ్గితే, అందులో నేను ఒకరిని. పిఠాపురం ప్రజలు నన్ను గెలిపించి ఒక

(మిగతా 2లో)

## ఏపీలో ఇసుక తవ్వకాలు ఆపండి : సుప్రీం ఆదేశాలు



ఇసుక తవ్వకాల అంశంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఇసుక తవ్వకాలు జరుపుతున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని కీలక ఆదేశాలు జారీ చేసింది.

నేషనల్ గ్రీన్ ట్రెబ్యునల్ (ఎన్జీటీ) తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. పర్యావరణ అనుమతులు లేని ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని, అక్రమ తవ్వకాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. అనుమతులు ఉన్నచోట మాన్యువల్ గా ఇసుక తవ్వకాలు జరుపుకోవచ్చని సూచించింది.

అక్రమాలకు పాల్పడిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వంతోపాటు, ఎన్జీటీని కూడా ఆదేశించింది. ఈ వ్యవహారంలో మే 9 లోపు అఫిడవిట్ దాఖలు చేయాలంటూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖలను సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం కూడా మే 9వ తేదీ లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని తన ఆదేశాల్లో పేర్కొంది. తవ్వకాలు జరపడం లేదన్న విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని జేపీ వెంచర్స్ ను ఆదేశించింది.

ఎన్జీటీ తీర్పుపై ఎలాంటి స్టే విధించలేదని సుప్రీంకోర్టు వెల్లడించింది. పిటిషనర్ ఫిర్యాదుల మేరకు వెంటనే చర్యలు చేపట్టాలని ఏపీ

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### రోజుకు 3,500 కి.మీ.. నాలుగు సభలు

దావణగిరె, బళ్లారి సభలకు ఆయన హాజరయ్యారు. దాదాపు 4,300 కి.మీ. ప్రయాణించారు.

శనివారం మోదీ రెండు ర్యాలీలకే పరిమితమయ్యారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్, దక్షిణ గోవాలో జరిగిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఆ రోజు కొల్హాపూర్‌లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

శుక్రవారం కూడా ప్రధాని మూడు ర్యాలీలు, ఒక రోడ్‌షోలో పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్, బిహార్, యూపీలను చుట్టేశారు. ఉదయం 10.45కు మొదటి సభ ప్రారంభం కాగా.. 6.30 రోడ్‌షోతో ఆ రోజు కార్యక్రమాలు ముగిశాయి. మొత్తం మూడు వేల కి.మీ.కు పైగా ప్రయాణించారు.

ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఎండలు మండిపోతున్నాయి. మరికొన్ని రోజులు కూడా పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇంత వేడి వాతావరణంలో కూడా ఆయా పార్టీల నేతలు తమ ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు.

### చందనోత్సవ ఏర్పాట్లపై జివిఎంసి కమిషనర్ సమీక్ష

దోమలు లేకుండా ఫాగింగ్, స్ప్రెయింగ్ చేయాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. రోడ్ల యందు భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, హోర్డింగులు, అస్తవ్యస్తంగా ఉన్న అనధికారిక కేబుల్ వైర్లను తొలగించి భక్తులు గ్రహించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అవసరమైనచోట్ల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి జివిఎంసి సిటీ ఆఫరేషన్ సెంటర్ కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావును ఆదేశించారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా విరిగిన లేదా రోడ్లపైకి వాలిన చెట్ల కొమ్మలను తొలగించాలని, రోడ్లకు ఇరువైపుల, సెంట్రల్ మిడియన్ ల నందు ఆకర్షణీయంగా మొక్కల నిర్వహణ చేపట్టాలని డిడిహెచ్ ఎం.దామోదరావును ఆదేశించారు. గోశాల, తొలిపావంచ నుండి అడవివరం వరకు అభివృద్ధి పనులలోనున్న పనులను పూర్తి చేయాలని, అలాగే రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని, మరుగుదొడ్లకు నిరంతరం నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే మే 8వ తేదీ నాటికి అవసరమగు లైటింగ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దేవస్థానం అధికారులు, పోలీస్ అధికారులను సమన్వయం చేసుకొని కొండపైన, దిగువన పర్యవేక్షించాలని జోన్-2, జోన్-8 జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

చందనోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని కె.ఎస్ విశ్వనాథన్ కు కమీషనరు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డి సి (ఆర్) ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, వినయ్ కుమార్, శాంసన్ రాజు, రామ్మోహన్ రావు, వేణుగోపాల్, జోనల్ కమిషనర్లు శైలజ వల్లి, ఆర్జీవి కృష్ణ, హైమావతి, ఎ.ఎం.ఒ.హెచ్.ఒ కిషోర్, ఎసిపి రఘునాధరావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

### సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకివ్వరు?: చంద్రబాబు

నిలదీశారు. ఎన్నికల అధికారులు చెప్పినా రాష్ట్ర అధికారులు వినే పరిస్థితి లేకుండా పోయిందని.. కుంటి సాకులతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. ఒక పార్టీ, ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం పనిచేసే అధికారులు ప్రజాస్వామ్యానికే ప్రమాద కరమన్నారు. పింఛను తీసుకునేందుకు వెళ్లే క్రమంలో ఏ ఒక్కరు చనిపోయినా రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని హెచ్చరించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలని.. తప్పుడు రాజకీయాలు చేసి నాటకాలు ఆడొద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"బ్యాంకుల్లో నగదు జమ చేస్తే తీవ్రమైన ఎండలో వృద్ధులు ఎలా వెళ్తారు? గత నెలలో సచివాలయాల చుట్టూ తిప్పించారు.. ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిప్పిస్తున్నారు. కుంటిసాకులతో వృద్ధులను ఇబ్బంది పెడుతున్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు లేవని గత నెలలో చెప్పారు.. అప్పుడు లేని వివరాలు ఇప్పుడెలా వచ్చాయి?" అని చంద్రబాబు నిలదీశారు.

### జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

1, 2లకు కలిపి మొత్తం 24 లక్షల మంది ఈ ఏడాది పోటీ పడిన సంగతి తెలిసిందే.

దరఖాస్తు ఫీజు చెల్లింపులు మే 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఇచ్చారు. అడ్మిట్ కార్డులు మే 17 నుంచి 26 వరకు వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతారు. మే 26వ తేదీన ఉదయం పేపర్ 1 పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 2 పరీక్ష 2.30 నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఇక మే 31న రెస్పాన్స్ షీట్లు అందుబాటులోకి తీసుకొస్తారు. ప్రైమరీ ఆన్సర్ కీ జూన్ 2న విడుదల చేస్తారు. ఆన్సర్ కీపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం జూన్ 9న ఉదయం 10 గంటలకు ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ 'కీ' కూడా విడుదల చేస్తారు. ఆర్కిటెక్చర్ అప్టిట్యూడ్ టెస్ట్ రిజిస్ట్రేషన్ జూన్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. జూన్ 10 నుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభంకానుంది.

## చోడవరంలో సింహ గర్జన

చోడవరంలో ఎమ్మెల్యేగా ధర్మశ్రీ అన్న నిలబడుతున్నారు మంచివాడు సమ్యుడు మీ చల్లని దీవెనలు ఆశీస్సులు ఉండాలను కోరుకుంటున్నాను అలాగే ఎంపీ అభ్యర్థిగా ముత్యాలన్న నిలబడుతున్నారు మీ చల్లని దీవెనలు ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు ఈసారి కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు చోడవరం అంతా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రజలతో జన సముద్రంగా మారింది

## ఎన్డీఏ అభ్యర్థులు గెలుపు కోరుతూ లోతు గడ్డలో విస్తృతంగా ప్రచారం



పాడేరు, (విశాఖ సమాచారమ్): అంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని వైసీపీ అరాచక పాలన కు ఓటు తో ఓడించాలి అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు, బీజేపీ, టీడీపీ, జనసేన,ఉమ్మడి అభ్యర్థులు అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, పాడేరు అసెంబ్లీ అభ్యర్థిని గిడ్డి ఈశ్వరి గెలుపు కోరుతూ లోతు గెడ్డ పంచాయతీ లో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేసి అరకు పార్లమెంట్ కి కమలం గుర్తు కు,పాడేరు అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి టీడీపీ సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని కోరారు, ఈ సందర్భంగా లోతు గడ్డ లో రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోంది వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ఏకైక లక్ష్యంగా బీజేపీ, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులు ను గెలిపించాలని డా,, బాబా సాహెబ్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటు తో అవినీతి పాలనకు స్వస్తి చెప్పి టీడీపీ సైకిల్ గుర్తుకు పై బీజేపీ ఎంపీ అభ్యర్థి గుర్తు కమలం గుర్తుకు ఓటు బటన్ నొక్కాలని కోరారు,వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులు పక్క దారి మళ్లించి ,గ్రామ పంచాయతీ ల్లో అభివృద్ధి కాకుండా అడ్డుకోవడం దారుణంగా ఉందని,ఒక్క చాన్స్ అని ఓటు అడిగి అధికారంలోకి రాగానే బస్ చార్జీలు, విద్యుత్ చార్జీల పెంపు, ఇంటి పన్ను చెత్తపన్ను లతో ప్రజలు నుండి వసూలు చేస్తున్నారు అని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో మే 13 జరిగే ఎన్నికల్లో వైసీపీ పాలన ఓడించేందుకే ఓటు బటన్ నొక్కి వైసీపీ పాలనకు అంతం చెయ్యాలి అని పిలుపునిచ్చారు రాష్ట్రంలో బీజేపీ జనసేన టీడీపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జోవో నంబర్ 3 పునరుద్ధరణ చేస్తారని తెలిపారు. యువకులు ప్రతీ ఒక్కరూ వైసిపి కి గద్దె దింపాలని కోరారు, పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో అభివృద్ధి యువత కు ఉపాధి, మహిళలు కు మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ,పింఛన్ లు నాలుగు వేల రూపాయలు వరకు పెంచుతుంది అని ప్రతీ వలింటర్ కు 10,000 రూపాయల వరకు పెంచి యధావిధిగా గ్రామ వాలింటర్ కు మరింత లాభం వచ్చే లా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రవికుమార్ పెనుమాక తెలిపారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిటి రాజు,బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు విజయ లక్ష్మి, మహిళా మోర్చా సభ్యు రాలు లకే స్వాతి, రమణ గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్నే మానమ్మకం, జగనన్నతోనే మా భవిష్యత్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పురపాలక సంఘం 15 , 13వ వార్డులలో జగనన్న, జోగన్నలకు నిండు మనసుతో సంపూర్ణ మద్దతు తెలిపిన రెండు వార్డుల ప్రజానీకం వార్డులలో గడప గడపకు సాగిన వైసీపీ ఎన్నికల ప్రచారంలో - ప్రతీ గడపనా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు కి నీరాజనాలు పలికి మళ్లీ మీరే కావాలని కోరుకున్న వార్డుల ప్రజానీకంరెండు వర్డుల్లోనూ జగనన్నకు అడుగు అడుగునా మద్దతుగా నిలుస్తూ మళ్లీ వైసీపీకి భారీ అధిక్యం కట్టబెట్టేందుకు తామంతా ఇప్పటికే సంసిద్దంగా ఉన్నాం. పార్వతీపురం పురపాలక సంఘం, బెలగాం ప్రాంతం పరిధిలో గల 15వ మరియు 13వ వార్డులో నేడు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సారధ్యంలో వార్డు కౌన్సిలర్లు చీకటి అనురాధ, ఎగిరెడ్డి భాస్కరరావు మరియు వందాన కృపాభాయి, నేతాజీల ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానిక ప్రజానీకం పాల్గొని జననేతకు మద్దతు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావుని ఆశీర్వదిస్తూ దీవించారు. మళ్లీ మన ప్రజా ప్రభుత్వం తెచ్చుకునేందుకు, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేం దుకు ప్రజలు అంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అందుకు తామంతా సిద్ధం అని వార్డుల ప్రజలు అంతా గడప గడపన హారతులు పట్టి మనసారా ఆశీర్వదించి దీవించి జోగారావు తో కలిసి తిరిగి వారి సంపూర్ణ మద్దతును సహితం తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యులు కోయ్యాన శ్రీవాణి, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక వార్డు కౌన్సిలర్ సభ్యులు చీకటి అనురాధ, ఎగిరెడ్డి భాస్కరరావు మరియు వండాన కృపాభాయి, నేతాజీలతో పాటు వివిధ వార్డులకు చెందిన వైసిపి కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, స్టేట్ డైరెక్టర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగానిర్ధారణ పరీక్షలు సకాలంలో నిర్వహించాలి



పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్): రోగనిర్ధారణ పరీక్షలు సకాలంలో నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు ఆదేశించారు. ఈ మేరకు ఆయన సీతానగరం పిహెచ్సి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. జ్వర లక్షణాలతో అప్పుడే అక్కడకు వచ్చిన ఒక పాపకు ల్యాబ్ సిబ్బందిచే నిర్దారణ పరీక్షలు చేయించి వాటి ఫలితాలను పరిశీలించారు.గర్భిణీ లతో మాట్లాడి మాతాశిశు సంరక్షణ కార్డులో వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వేసవి రీత్యా వడదెబ్బ,డీ హైడ్రేషన్ మొదలగు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, ఓఆర్ఎస్ అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. గర్భిణీలకు,దీర్ఘ కాలిక రోగులకు సాధ్యమైనంతవరకు వారి పరిధిలోనే ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలన్నారు.క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వలెన్స్ చేపట్టాలన్నారు. ల్యాబ్ రికార్డులు ఎంఎఫ్7, ఎంఎఫ్9 తనిఖీ చేసారు.బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున బుధ,శని వారాల్లో నిర్వహించే వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలను గ్రామాల్లో త్వరగా నిర్వహిం చాలన్నారు. ఆసుపత్రిలో అత్యవసర ప్రాథమిక చికిత్స సిద్ధంగా ఉంచాలన్నారు. ఇన్వర్టర్, బ్యాటరీ పనితీరును ఎప్పటికపుడు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని,సిహెచ్ఓ ఎస్వీ రమణ, సూపర్ వైజర్ భవాని,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### హీరో చిరంజీవికి వంగా గీత కితాబు : తనకే మద్దతట

ఎమ్మెల్యేగా ఆయనకు అప్పగించారు. చిరంజీవి గారికి నా పనితీరు గురించి తెలుసు, నా మాటతీరు, నా పద్ధతి తెలుసు. ఆయన ద్వారానే నేను ఈ పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయ్యాను. ఆయనకు పేరు వచ్చే చాలా కార్యక్రమాలు చేయించాను.

పిఠాపురం నియోజకవర్గంలో హోటల్ మేనేజ్ మెంట్ కాలేజి, పాదగయ క్షేత్రంలో వసతి సదుపాయాలు కల్పించగలిగాం అంటే చిరంజీవి గారి వల్లే. ఒకవేళ వస్తే తమ్ముడి తరఫున ప్రచారానికి వస్తారేమో కానీ, చెల్లెల్ని ఓడించమని మాత్రం చెప్పరు అని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది" అని వంగా గీత వివరించారు.

### ఏపీలో ఇసుక తవ్వకాలు ఆపండి : సుప్రీం ఆదేశాలు

ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్రిమినల్ చట్టాల మేరకు ఎఫ్ఐఆర్ దాఖలుకు చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. తదుపరి విచారణను మే 10కి వాయిదా వేసింది.

## ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారుల పాత్ర కీలకం

పాడేరు, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారులు పాత్ర కీలకమని అరుకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి, ఐటీడీఏ పీవో వి .అభిషేక్ స్పష్టం చేశారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయం సమావేశ మందిరంలో, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్ లో ఏర్పాటు, ఈవీఎంల కమిషనింగ్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంల సక్రమంగా పనిచేయకపోతే సెక్టార్ అధికారులకు ఫోన్ చేస్తారని చెప్పారు. వెంటనే స్పందించి సంబంధిత పరికరాన్ని మార్చాలని సూచించారు. పోల్ పర్సంటేజ్ ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి నియమించాలని చెప్పారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటలకు ముగించాలని చెప్పారు. ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ డి సి వి . వి.ఎస్ శర్మ, తాసిల్దారులు బి. రవికుమార్, రాజా రామ్మోహన్ రావు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మంగళవారం 30-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : బ. సప్తమి రా. 02.48 |
| నక్షత్రం | : ఉత్తరాషాఢ రా. 01.40 |
| వర్జ్యం | : రా. 10.13 ల 11.45 |

## పార్వతీపురం లో విజయచంద్ర విజయం ఖాయం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గంలో ప్రచారంలో నిమగ్నం, ఉమ్మడి పార్టీల నినాదాలతో పార్వతీపురం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, వైసిపిని ఇంటికి పంపడం ఖాయమని, నినాదాలు బోనెల విజయ్ చంద్ర కు పట్టం కడతామని, పట్టణ వాసులు, తెలుగు దేశం - జనసేన, బిజెపి పార్టీల పార్వతీపురం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర గ పర్యటనపార్వతీపురం పట్టణం 5,14వ వార్డులో ఎన్నికల ప్రచారంలో కార్యక్రమం జోరుగా సాగుతోంది. తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర రాక ఘన స్వాగతం పలికిన టీడీపీ - జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు, ప్రజానీకం. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ, చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న, విజయ చంద్ర ఈ కార్యక్రమంలో టిడిపిస్టేట్ సెక్రెటరీ తేజవతి, బిజెపి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, గొట్టపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, కోలామధు, మజ్జి కృష్ణమోహన్, బడేగౌరు నాయుడు, ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి శ్రీమతి అనుష, బిజెపి నాయకులు కొత్తకోట ప్రసాద్, జనసేన నాయకులు చెందక అనిల్ కుమార్, గోవిందమ్మ ఆగూరుమణి, రాజశేఖర్, అనిల్, రామారావు, బంగారు నాగభూషణం, గొట్ట శివ, జొన్నాడ శ్రీదేవి, మరియు టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో జోరుగా తెలుగు దేశం - జనసేన, బిజెపి పార్టీలప్రచారం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ముమ్మరంగా పర్యటిస్తున్నారు. పార్వతీపురం పట్టణం 5,14వ వార్డులో ఎన్నికల ప్రచారంలో కార్యక్రమం జోరుగా సాగుతోంది. తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బోనెల విజయ్ చంద్ర రాక ఘన స్వాగతం పలికిన టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు,ప్రజానీకం.

ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ,చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి విజయ చంద్రన్న వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల బరిలో 15 మంది

### ఇద్దరు నామపత్రాల ఉపసంహరణ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజక వర్గ ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు నిలిచారు. సోమవారం నామ పత్రాల ఉప సంహరణ కు తుది గడువు కావడం తో ఇద్దరు అభ్యర్థులు 1) దాసరి లక్ష్మి సంధ్య( ప్రజాప్రస్థానం), 2) ఏలూరి ధర్మావతి(స్వతంత్ర) లు తమ నామపత్రాలను ఉప సంహరించుకొన్నారు. కాగా ఈ నెల 18 న ప్రారంభమైన నామ పత్రాల దాఖలు లో మొత్తం 20 మంది అభ్యర్థులు 32 సెట్లు దాఖలు చేసిన విషయం విదితమే.ఈనెల 26 న నామ పత్రాల పరశీలన అనంతరం వాటిలో 3 నామ పత్రాలు బి ఫార్మ్ లు సమర్పించక పోవడం తో తిరస్కరణ కు గురయ్యాయి. అవి 1) గంటా రవి తేజ (తెలుగుదేశం),2) ముత్తం శెట్టి జ్ఞానేశ్వరి( వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ),3) అడ్డాల స్వప్న( కాంగ్రెస్ పార్టీ).మొత్తం 20 మంది అభ్యర్థుల్లో 3 నామపత్రాలు తిరస్కరణ అనంతరం మిగిలిన 17 మంది లో ఇద్దరు సోమవారం తమ నామపత్రాలను ఉప సంహరించుకొన్నారు.

**బరిలో 15 మంది** : మే 13 న జరగబోవు సార్వత్రిక ఎన్నికల నిమిత్తం భీమిలి నియోజక వర్గ బరిలో మొత్తం 15 మంది నిల్చుని తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వారిలో అధికార వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ముత్తం శెట్టి( అవంతి) శ్రీనివాసరావు, కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నుండి అడ్డాల వెంకట వర్మ రాజు తో పాటు మరో 12 మంది బరిలో మిగిలి ఉన్నారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 30-04-2024


## అనన్యభక్తి

అన్ని భక్తి లలో కన్నా గొప్పది, ఉత్తమమైనది అనన్యభక్తి !!...

విధి అంటే తప్పక చేయదగింది, దీనికే చట్టం, నియమం, శాసనం అనే అర్థాలున్నాయి.

వైదికభక్తి అనేది బాధ్యత అనే భావముమీద ఆధారపడి ఉంటుంది.

భగవంతుడి అనుగ్రహం పొందడానికి తనవంతు బాధ్యతగా వినడం, కీర్తించడం, స్మరించడం సహా తొమ్మిదిరకాల బాధ్యతల్ని నిర్వర్తించడమే భక్తిలోని ప్రధాన నియమం.

వాటినే నవవిధ భక్తిమార్గాలని పురాణాలు చెబుతున్నాయి...

అవి- శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చన, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం.

ఎవరి శక్త్యానుసారం వారు నియమ పూర్వకం గా అవలంబించి తరించే భక్తి మార్గాన్ని చూపుతాయి అవి..

వీటన్నింటి కంటే అతీతమైనది అనన్య భక్తి!!...

మనసులో ఇతర ఆలోచనలకు చోటు లేకుండా భగవంతుడి పట్ల మాత్రమే దృష్టి కలిగి ఉండటం దీని లక్షణం.

దీనికే శుద్ధ భక్తి, ఏకాగ్రతా భక్తి అనే నామాంతరాలు ఉన్నాయి...

జగత్తులో దైవం తప్ప మరొకటి ఏదీ లేదు అనే విశ్వాసం కలిగి ఉండటమే అనన్య భక్తి అని వేదాంతులు చెప్పిన మాట.

'అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ' అని వైదిక మంత్రం చెబుతోంది.

ఇదే భావాన్ని పోతన 'నీవే తప్ప నితఃపరంబెరుగ అని చెప్పాడు.

కాబట్టి ఈ విశ్వమంతా భగవత్స్వరూపమే అనే భావాన్ని కలిగి ఉండాలి.

ఏది చూసినా దైవస్వరూపమే అనుకోవాలి. ఏది చేసినా దైవసేవే ఎక్కడ నడిచినా దైవప్రదక్షిణమే...

అనే భావంతో జీవితాన్ని గడపాలి!!...

ఇదే అనన్యభక్తి ముఖ్య లక్షణం...

## రానున్నది కూటమి ప్రభుత్వమే : గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వచ్చే ఎన్నికలలో కూటమి పార్టీ లు ఘన విజయం సాధించి ప్రభుత్వం ను ఏర్పాటు చేయడం ఖాయం అని భీమిలి నియోజక వర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానికం గా గల గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం సోమవారం విడుదల చేసిన ప్రకటన లో పేర్కొంటూ ఎన్నికల ప్రచారం లో భాగంగా పద్మనాభం మండలం లో గంధవరం, కొవ్వాడ, పెంట,అనంతవరం, బాంధేవ పురం, విలాస్కాని పాలెం తదితరుల ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆయా ప్రాంతాలలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడినది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో 2019 లో ఒక్క ఛాన్స్ అని చెప్పిన జగన్ ప్రభుత్వంను ఏర్పాటు చేసారన్నారు. అయితే తప్పుడు హామీలను ఇచ్చి అవి నెరవేర్చక ముఖ్యమంత్రి జగన్ ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. అందికే నేడు ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదని అన్నారు. గతం లో తెలుగుదేశం పార్టీ ని స్థాపించిన దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు కు అలనాడు గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పట్టినట్లు మరలా నేడు అదే పునరావృతం అయి ప్రజలు కూటమి పార్టీ లకు బ్రహ్మ రథం పడుతున్నాయని అన్నారు.త్వరలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రం లో ప్రజల కష్టాలు తొలగిపోతాయని ఆయన అన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## జేవి అగ్రహారంలో వైసీపీ ఎన్నికల ప్రచారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 4 వ డివిజన్ పరిధి జేవి అగ్రహారం లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించింది.36 వ రోజు ప్రచారం లోభాగం గా 4 వ డివిజన్ కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక ఎం ఎల్ ఏ, వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో ఫాన్ గుర్తు కు ఓటు వేసి విశాఖ ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ, భీమిలి నియోజక వర్గ శాశన సభ్యునిగా తనను గెలిపించాలని అవంతి ప్రజలను కోరారు. వైసీపీలో పలువురు చేరిక:4,5 డివిజన్ పరిధిలో తెలుగుదేశం చెందిన 100 కుటుంబాలు, జనసేన పార్టీ కి చెందిన 50 కుటుంబాలు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం బుచ్చుకొన్నారు. వారికి అవంతి శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరం గా ఆహ్వానించారు. కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 3వ డివిజన్‌లో తెలుగుదేశం ఎన్నికల ప్రచారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3 వ డివిజన్ పరిధి పలు ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అప్పికొండ వీధి, కొంకి వీధి, కొండపేట, రాజారావు పేట తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భం గా ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో ను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి లో కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గెలుపు తథ్యం అని అయితే భారీ మెజార్టీ వచ్చేలా అందరూ సహకరించాలని కోరారు. గంటా శ్రీనివాసరావు తోనే భీమిలి కి మహర్ధశ పడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమం లో పార్టీ కి చెందిన 2,3, డివిజన్ల కార్పొరేటర్లు గాడు చిన్నికుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, జనసేన నాయకులు అక్కరమాని దివాకర్, బీజేపీ నాయకులు కె రామానాయుడు, సునీత, టీడీపీనాయకులు మారోజు సంజీవ్ కుమార్, పెంటపల్లి యోగీశ్వరరావు, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, చురకల రమణ, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇస్తే.. మీతోనే ఉంటాం : ఆడారి సతీమణి మాలతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి ఒక్కసారి అవకాశం ఇస్తే జీవితాంతం మీతోనే ఉంటామని, ఆడారి సతీమణి మాలతి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 90 వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు ఇంచార్జి చుక్కా ప్రసాద్ రెడ్డి అధ్వర్యంలో బుచ్చిరాజు పాలెం గొల్లవీధి ప్రాంతాల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, సతీమణి ఆడారి మాలతి, కో అబ్జర్వర్ పేడాడ రమణి కుమారి తో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్న ఆడారి ఆనంద్ శాసన సభ్యులు అయితే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వార్డులో కలియ తిరిగిన ఆమె ఓటర్లకి కరపత్రాలు ఇస్తూ, ఓటును అభ్యర్థించారు. నియోజకవర్గ ప్రజలను సొంత వాళ్ళల చూసుకొనే నాయకులు ఆడారి అని, ప్రజలందరూ, మద్దతు తెలపాలని సూచించారు. పిలిస్తే పలికే నాయకుడిగా ఆనంద్ ప్రతి ఒక్కరి కష్టంలో తోడుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తా**

**పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్**

**మద్దతు తెలిపిన నార్త్ ఇండియన్స్**

ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తానని, ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్న తనకు మద్దతు తెలపాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ ఆధ్వర్యంలో శ్రీహరిపురం గణేష్ పూజ కల్చర్ అసోసియేషన్. కమిటీ సభ్యులు, నార్త్ ఇండియన్స్ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నార్త్ ఇండియన్స్ కి సర్టిఫికెట్స్ రావట్లేదని అన్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఈ సమస్య పరిష్కరిస్తానని ఆయన నార్త్ ఇండియన్స్ కి హామీ ఇచ్చారు.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే స్థానికులతో పాటు నార్త్ ఇండియన్ కి కూడా సమస్యలు పరిష్కరిస్తారు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించినట్లయితే, ఎమ్మెల్యే అయిన తర్వాత మీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని అన్నారు. విశాఖ పశ్చిమ లో ఆనంద్ కుమార్ గెలిచినట్లయితే తమకు అండగా ఉంటారని ఉత్తర భారతీయులు అనడం, గెలిచినంత సంతోషంగా ఉందని తెలిపారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా ఎటువంటి తీర్మానాలు చేపట్టలేదు. వ్యవసాయం, విద్య, ఆరోగ్య, నీటిపారుదల, గృహ నిర్మాణ, తదితర శాఖల పై ఎంపీపీ మండల అధికారులతో సర్పంచ్ ఎంపీటీసీలు వారి పంచాయతీ సమస్యలు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో వేసవి కాలం సమయంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , ఎంపీడీవో కీర్తి స్పందన, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీవిశ్వేశ్వర ఆలయం వద్ద మజ్జిగ చలివేంద్రం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక 1వ డివిజన్ చొట్టివలస పరిధి కొండపేట కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద సోమవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటయింది. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటైనచలివేంద్రం ను కమిటీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిత్యం వందలాది మంది ప్రజలు ఇటు భోగాపురంమండల గ్రామాలకు, అటు భీమిలి జోన్ ప్రాంతాలకు ఆలయం మీదగా రాకపోకలు సాగిస్తున్నారని వేసవి తీవ్రత దృష్ట్యా వారి దప్పికను తీర్చేందుకు కాశీ విశ్వేశ్వరుని అనుగ్రహం తో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామని వారు అన్నారు. కార్యక్రమం లో పలువురు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 3వ డివిజన్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 3 వ డివిజన్ పరిధి లో పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించింది. కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ భీమిలి నియోజక వర్గ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు( హాసిని వర్మ) సతీమణి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అడ్డాల స్వప్న వర్మ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. అలాగే హస్తం గుర్తు పై ఓటు వేసి నియోజక వర్గం లో స్థానికుడు, భీమిలి వాసి అయిన తన భర్త వర్మ రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో పార్టీ కి చెందినఅడ్డాల సుహాసిని, పలువురు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉన్నత భవిష్యత్ కై కూటమి అభ్యర్థిని గెలిపించాలి



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రాభివృద్ధి,రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ఎన్డియే కూటమి తరపున నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ ని గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని టిడిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి దూళి రంగ నాయకులు కోరారు. సోమవారం నాడు మండలంలో గోవిందపాలెం గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఓటర్లతో ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ విలువైన ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా సుందరపు విజయ్ కుమార్ కు గాజు గ్లాసు గుర్తుపై, అనకాపల్లి పార్లమెంట్ బిజేపి అభ్యర్థి సీఎం రమేష్ కు కమలం గుర్తుపై ఓటు వేసి వారిద్దరిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):**33/11 కె.వి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ లో పిఎంఐ పనుల వలన నేడు యలమంచిలి మున్సిపాలిటీ, మండలంలో సోమలింగ పాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం గ్రామాలు, యలమంచిలి, ఎర్రవరం, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రోజు రోజుకి ప్రతిపక్ష పార్టీల కూటమి బలహీన మవుతుండగా వైసిపి పార్టీ అధినాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రజలకు విశ్వాసం అంచ లంచలుగా పెరుగుతూ పోతూ ఉన్న క్రమంలో అనేకమంది ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలను వీడుతూ వైసిపిలో చేరడం జరుగుతుంది. అలానే పార్వతీపురం నియోజకవర్గం నియోజకవర్గంలో కూడా వైసీపీకి ప్రజాదారణ మెండుగా ఉండడాన్ని గ్రహించిన ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒక్కొక్కరిగాను, మూకుమ్మడిగాను ఇటీవల కాలం నుంచి వరుసగా వైసీపీలో చేరుతూ జగనన్నకు తోడుగా నిలిచేందుకు తమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు గాను ముందుకు వస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సాదర స్వాగతం పలుకుతూ అభివృద్ధిని అకాంక్షించేవారు, ప్రజా శ్రేయస్సును కోరుకునే వారికి ఎప్పుడూ తన పార్టీలో స్థానం ఉంటుందని, తమ నాయకుడు ప్రజాహితం కోరి, ప్రజల శ్రేయస్సు కోరి పరిపాలన సాగించారు అని అది ఇప్పటికే గత 59నెలల పరిపాలనా కాలంలో వాస్తవ రూపంలో ప్రజానీకం చూడడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి తెలుపుతూ నేడు 15వ వార్డు మరియు 13వ వార్డులో పలువురు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆయన సమక్షంలో పార్టీ కండువాలు వేసుకొని వైసీపీలో చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారిలో ప్రధానంగా గొట్ట కుమార్, జమ్ము అప్పలరాజు, దేవుపల్లి నందబాబు వారికి చెందిన కుటుంబాలు వైసీపీలో చేరడం జరిగినది. అందరూ కలిసి సహకరించాలని జగనన్న గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిట్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యులు శ్రీమతి కొయ్యాన శ్రీవాణి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలతో చేసిన బ్రేక్‌ఫాస్ట్ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!



కరోనా పుణ్యామా అంటూ.. చాలా మందికి ఆరోగ్యంపై శ్రద్ధపెరిగింది. వారి డైట్‌లో అన్‌హెల్తీ ఆహారాన్ని తీసేసి.. ఆరోగ్యకరమైన, పోషకవిలువలున్న ఆహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో చిరుధాన్యాలు తమ ఆహారంలో చేర్చుకోవడానికి ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమంటూ చిరుధాన్యాలను తమ ఆహార మెనూలో చేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు. అరికల పొంగలి, కొర్రల ఇడ్లీ, సజ్జల దోశలు, జొన్న రొట్టెలు.. ఇలా చిరుధాన్యాలతో ఎన్నో రకాల డిషెస్ చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది, ఎన్నో అనారోగ్యాలు దూరమవుతాయని చాలా మందికి తెలుసు. ఇవి మనం ఫిట్‌గా ఉండటానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీర బరువుని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు, మీ డైట్‌లో చిరుధాన్యాలు చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని చెబుతున్నారు.

చిరుధాన్యాలలో మన శరీరానికి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్, ఫైబర్, సాల్ట్స్, మినరల్స్, విటమిన్ B12, B6 వంటి పోషకాలు మెండు గా ఉంటాయి. . మాంసాహారంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతు న్నారు. దీనిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. మహిళలు చిరుధాన్యాలను వారి డైట్‌లో చేర్చుకుంటే.. రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుంది. దీనిలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుంది. బౌల్ మూవ్‌మెంట్ సాఫీగా ఉండేలా చూసుకుంటుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** చిరుధాన్యాలు బరువు తగ్గేందుకు సహాయపడతాయని ఇక్రిశాట్ వెల్లడించింది. చిరుధాన్యాలను తరచూ తినడం వల్ల శరీరంలోని మొత్తం కొలెస్ట్రాల్‌తో పాటు, హానికరక ట్రైగ్లిజరైడ్స్ మోతాదునూ తగ్గిస్తాయని స్పష్టం చేసింది. వివిధ దేశాలకు చెందిన ఐదు సంస్థలు ఇక్రిశాట్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ అధ్యయయనంలో ఇప్పటికే జరిగిన 19 పరిశోధనల ఫలితాలను విశ్లేషించారు. చిరుధాన్యాలను తరచూ తిన్నవారిలో మొత్తం కొలెస్ట్రాల్ మోతాదు 8% వరకు తగ్గిందని, అదే సమయంలో హానికరక లోడెన్సిటీ లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరాల్ కూడా 10% వరకు తగ్గినట్లు ఈ అధ్యయనం స్పష్టం చేసింది.

**క్యాలరీలు త్వరగా కరుగుతాయి..** చిరుధాన్యాలలో ఉండే ఫైబర్ ఆహారం ద్వారా శరీరం పొందిన అధిక క్యాలరీలను ఖర్చయ్యేలా చేస్తుంది. దీనివల్ల అధిక బరువు సమస్య దరిచేరదు. చిరుధాన్యాలలో ఉండే.. విటమిన్ B కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్స్‌ను విచ్ఛిన్నం చేసి.. రక్తంలోని హోమోసిస్టీన్ స్థాయుల్ని అదుపులోకి తెస్తుంది. దీని కారణంగా రక్తనాళాల్లో ఎక్కువ కొవ్వులు చేరవు. చిరుధాన్యాలు రోజూ ఆహారంలో చేర్చుకుంటే గుండె సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు.

**బరువు తగ్గుతారు..** బరువు తగ్గాలనుకునే వారికి చిరుధాన్యాలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. పప్పు ధాన్యాలతో పోలిస్తే చిరుధాన్యాల్లో ఫైబర్, విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్, అమైనో యాసిడ్స్.. వంటివన్నీ అధికంగా లభిస్తాయి. దీనిలో మాంగనీస్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్.. వంటి శరీరానికి అవసరమైన మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలన్నీ లభించడం వల్ల ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. చిరుధాన్యాలు జీవక్రియల పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. దీంతో శరీరంలో పేరుకున్న కొవ్వు నిల్వలు సులభంగా కరిగిపోతాయి. దీనివల్ల, శరీర బరువు కంట్రోల్‌లోనికి వస్తుంది.

**ఎముకలు స్ట్రాంగ్ అవుతాయ్..** ఈ రోజుల్లో చాలా మంది మహిళలు కాల్షియం లోపంతో బాధపడుతున్నారు. దీనికారణంగా ఎముకల సమస్యలు అధికమవుతున్నాయి. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే.. కాల్షియం లోపాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాగుల్లో లభించే క్యాల్షియం, విటమిన్ 'డి'.. ఎముకలు బలంగా తయారయ్యేందుకు దోహదపడతాయి. కాబట్టి రోజూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎముకలు దృఢంగా తయారవుతాయి.

# రోజుకు రెండు గ్లాసుల పాలు..



పాలు చిన్నపిల్లలే కాదు పెద్దలు కూడా ప్రతీ రోజూ తాగాలి. ఎన్నో పోషకాలు మనకు పాలల్లో ఉంటాయ్. రోజుకు కనీసం ఓ కప్పు పాలు తాగితే శరీరానికి కావాల్సిన క్యాల్షియం, ఇతర పోషకాలు అందుతాయ్. గర్భిణులు కూడా రోజు పాలు తాగడం వల్ల కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహదం చేస్తుంది. పాలల్లో ఎన్ని పోషకాలు ఉన్నాయ్, ఎలాంటి ప్రయోజనాలున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలతో కలిగే ప్రయోజనాలు**

పాలల్లో కేవలం క్యాల్షియం మాత్రమే కాదు, క్యాలరీలు, కొవ్వు, ప్రొటీన్లు, లైసిన, అమైనో ఆమ్లాలు కూడా ఉండడం విశషం.కేవలం 150 మిల్లీలీటర్ల పాల్లో 5 గ్రాముల ప్రొటీన్ ఉంటుందంటే పాలల్లో ఉన్న శక్తి అర్థం చేసుకోవచ్చు.

పాలల్లో ఉండే పొటాషియం, మెగ్నీషియం, ఫ్లేవనైడ్లు రక్తపోటును తగ్గిస్తుంది. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే పాలల్లో కొవ్వు కూ ఉండడం వల్ల ఈ విషయంలో వారు వైద్యులను సంప్రదించాల్సిన అవసర ముంది.

పళ్లపై ఎనామిల్ అనబడే గట్టి పొర ఉంటుంది. పాలు ఈ ఎనిమిల్‌ను గట్టిపరుస్తుంది. దీంతో పళ్లు పాడ్నుకాకుండా బలంగా ఉంటుంది.

పాలల్లో ఉండే ఇమ్యూనో గ్లోబులిన్లు రోగనిరోధకశక్తిని పెంచుతాయ్. జున్ను పాలల్లో ఈ గ్లోబులిన్లు అధికంగా ఉంటాయ్.

మీ చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని కూడా పాలతో మెరుగుపరుచుకోవచ్చు. పాలలో ఉండే ప్రొటీన్లు, వైటమిన్ ఏ, జింక్ పోషకాలు చర్మాన్ని కాంతివంతంగా తయారు చేస్తుంది.

ఎండాకాలంలో మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా వుంచుతుంది. ఉదయం ఒక గ్లాసు పాలు తాగితే అందులో ఉండే పొటాషియం, సోడియం, మెగ్నీషియం మీకు ఇన్స్‌టాంట్ ఎనర్జీని అందిస్తుంది.

గర్భిణుల కడుపులోని బిడ్డ బాగా ఎదగాలంటే వైటమిన్లతో పాటు ఐయోడిన్ చాలా అవసరం. పాలల్లో ఈ ఐయోడిన్ పుష్కలంగా ఉండడం వల్ల గర్భిణులు రోజూ పాలను తప్పనిసరిగా తాగాలి.


పాలల్లో మొత్తం 13 పోషకాలుంటాయ్. మీరు రోజూ పాలు తాగుతున్నారంటే మీ శరీరానికి అవసరమైన అన్ని పోషకాలనూ ఇస్తున్నట్లు అనుకోవచ్చు. అన్ని పోషకాల్లో క్యాల్షియం మెండుగా ఉంటుంది. పుట్టుకతోనే యముకలు బలహీనంగా ఉన్న పిల్లలకు రోజూ రెండు గ్లాసుల పాలు వారి ఎతముకలను బలంగా తయారు చేస్తుంది.

మానసిక ఆరోగ్యానికి కూడా పాలు చాలా మంచివని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే వైటమిన్ బి, వైటమిన్ సి, వైటమిన్ బి జీర్ణసమస్యను పరిష్కరించడమే కాకుండా మెదడును చురుగ్గా వుంచుతుంది.

పడుకునే ముందు ఓ ఫుల్ గ్లాసు గోరువెచ్చని పాలు తాగితే ఇందులో ఉండే ట్రిప్టోఫాన్ శరీరంలోని మెలటొనిన్, సెరటొనిన్ హార్మోన్లను రేకెత్తించి నిద్రపుచ్చేలా చేస్తుంది.

రోజుకు మూడు సార్లు పాలు తాగితే ఎటువంటి అనారోగ్యం మీ దరిచేరదు. చిన్న వయసు నుంచే పిల్లలకు పాలతాగడాన్ని అలవాటు చేయాలి. లేదంటే కొందరికి తరువాత పాలంటే అలెర్జీలా అనిపిస్తుంది. పాలల్లో ఇన్ని పోషకాలు ఉన్నా కూడా ఇప్పటికీ చాలా మంది పాలంటే అసహ్యం చుకునేవారున్నారు.

# కనుబొమ్మలు మరింత ఆకర్షణీయంగా కనిపించడం ఎలా?



ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కనుబొమ్మల పాత్ర ముఖ్యమైనది. కనుబొమ్మలు లేని ముఖాన్ని ఊహించుకోవడానికి కూడా ఇష్టపడరు. చిన్న వెంట్రుకలు ఉన్నా, ఒత్తుగా కనుబొమ్మలు ఉన్నాయనేది అందరి కోరిక. ముఖం యొక్క మొత్తం అందాన్ని సులభంగా మార్చగల భాగం కనుబొమ్మ!

మీరు మేకప్ వేసుకునే వారైతే, మరింత మెరుగ్గా కనిపించేలా రాయవచ్చు. ప్రతి ఒక్కరికి భిన్నమైన కనుబొమ్మల డిజైన్ ఉంటుంది. కొన్ని సహజంగా ఆకర్షణీయంగా ఉంటే, చాలా మంది అందంగా కనిపించడానికి పార్లర్‌కు వెళ్లాలి.

1. **వంపు లేని కనుబొమ్మలు** వంపు లేని కనుబొమ్మల కంటే ఎక్కువ బాధించేది బహుశా ఏమీ లేదు. మీ నుదురులో వంపు లేనప్పుడు, మీ ముఖం ఎల్లప్పుడూ భావరహితంగా కనిపిస్తుంది.

**దీనికి మంచి పరిష్కారం:** కనుబొమ్మ పెన్సిల్‌ను మీ కనుపాప వెలుపలి అంచుతో సమలేఖనం చేయడం ద్వారా మీ కనుబొమ్మ యొక్క తగిన వంపును గుర్తించండి. అప్పుడు, మీరు ఈ ఆర్చ్ పాయింట్ క్రింద నుండి కనుబొమ్మను ఆకృతి చేయడం ప్రారంభించాలి. సహజంగా కనిపించేలా మీ కనుబొమ్మల ఆకారాన్ని నిర్ణయించండి. అవి కనురెప్పల నుండి దూరంగా ఉంటే, వాటి పెరుగుదల దిశలో వెంట్రు కలను విడిగా లాగండి, ఇది సహజంగా కనిపిస్తుంది. మీరు దీన్ని మొదటిసారి ప్రయత్నిస్తుంటే, కనుబొమ్మల సహజ ఆకృతిని గుర్తించ డానికి నిపుణుల సలహా పొందండి.

2. చాలా చిన్న కనుబొమ్మలు మీ కనుబొమ్మల ప్రారంభ దశల్లో బయటకు వచ్చే చిన్న వెంట్రుకలు మీకు లేకుంటే, వాటికి మేక్‌ఓవర్ ఇవ్వడానికి ఇది సమయం.

మీ ముక్కు కొన నుండి వరుసలో ఉంచడం ద్వారా మీ నుదురు కోసం సరైన ప్రారంభ బిందువును కనుగొనండి మరియు మృదువైన, చక్కటి చిట్కా నుదురు పెన్సిల్‌తో తేలికపాటి, ఈకలతో కూడిన స్ట్రోక్‌లను సృష్టించండి.

మీ కనుబొమ్మల అంచుకు కొద్దిగా ఫ్లిక్ జోడించడం మర్చిపోవద్దు. అదే రంగు యొక్క కనుబొమ్మ పొడి వాటి మధ్య అంతరాలను పూరించ డానికి మరియు మరింత సహజమైన రూపాన్ని సృష్టించడా నికి కూడా సహాయపడు తుంది. చాలా పొట్టి కనుబొమ్మల కోసం, శాశ్వత పరి ష్కారం పొందడానికి హైబ్రో పొడిగింపులను ఎంచుకోండి.

3. చిన్న/సన్నని కనుబొమ్మలు చిన్న వెంట్రుకలు, సన్నని కనుబొమ్మలు లేదా అసమాన కనుబొమ్మలు కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ చికాకు కలిగించేది. కానీ, కొన్ని సింపుల్ ట్రిక్స్‌తో మీరు ఈ సన్నని కనుబొమ్మ సమస్యను త్వరగా వదిలించుకోవచ్చు.

మీ కనుబొమ్మ జుట్టు రంగుకు సరిపోయే బ్రష్ మరియు ఐబ్రో పౌడర్ తీసుకోండి. బ్రష్ యొక్క విస్తృత ముగింపును ఉపయోగించి, కనుబొమ్మల అసమాన ప్రాంతాలను పూరించడం ప్రారంభించండి. అలాగే, బ్రష్ యొక్క కొనతో కనుబొమ్మల అంచులను అలంకరించండి.

మీరు కనుబొమ్మ పెన్సిల్‌ను ఉపయోగిస్తుంటే, సున్నితంగా మరియు సహజమైన ఆకృతి కోసం చాలా తేలికగా వర్తించండి. నేరుగా నుదురు గీతను గీయడానికి బదులుగా, మృదువైన చేతితో చిన్న గీతలను సృష్టించండి. చర్మానికి వ్యతిరేకంగా పెన్సిల్‌ను చాలా గట్టిగా నొక్కవద్దు.


4. చాలా పొడవైన కనుబొమ్మలు కనుబొమ్మలు పొడవాటి తోకలను కలిగి ఉంటే, ముఖం మొత్తం వంగిపోయి కనిపిస్తుంది. అందువల్ల, కనుబొమ్మలను సరైన రీతిలో ఆకృతి చేయడానికి సరైన నుదురు రిడ్జ్ ముఖ్యం.

పెన్సిల్‌ను నేరుగా మీ ముక్కు ముందు పట్టుకుని, వికర్ణంగా కదిలించండి. మీరు దానిని మీ కనుబొమ్మ ప్రారంభం నుండి చివరి వరకు గుర్తు పెట్టండి. అదే డిజైన్‌లో, ఐబ్రో పెన్సిల్ లేదా ఐబ్రో కలర్‌ని ఉపయోగించి కనుబొమ్మ లను నేచురల్ లుక్ కోసం గీయండి.

# పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి లక్షణాలు!

మన శరీరంలో కిడ్నీ చాలా ముఖ్యమైన అవయవం. మూత్రం రూపంలో శరీరంలో ఉండే చెడు పదార్థాలు, రసాయనాలను తొలగించడం దీని ముఖ్యమైన పని. కానీ, మూత్రపిండంలో ఏదైనా తేడాగా కనిపిస్తే.. వ్యాధుల బారిన పడేందుకు సంకేతాలుగా గుర్తించాలి. మూత్రపిండాల్లో చిన్న తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీన్నే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ అంటారు. సకాలంలో చికిత్స చేయకపోతే, పరిస్థితి తీవ్రంగా మారడం ప్రారంభమవుతుంది. అయితే ఈ సమస్యను సకాలంలో గుర్తించడం వల్లనే నియంత్రించే అవకాశం ఉంది.

గత కొన్నేళ్లుగా పాలీసిస్టిక్ కిడ్నీ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇది ఏ వయసులోనైనా జరగవచ్చు. ఈ వ్యాధిలో మూత్రపిండంలో తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీనిలో ద్రవం కూడా నిండి ఉంటుంది. కొన్నిసార్లు పొక్కులు కూడా రావచ్చు. ఇలా జరిగితే కిడ్నీ పని చేసే సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించకపోతే కిడ్నీ



ఫెయిల్యూర్‌కు దారితీస్తుం దని న్యూరాలజిస్ట్ డాక్టర్ హిమాన్షు శర్మ తెలిపారు. ఈ పరిస్థితిలో డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడికి కూడా అవకాశం ఏర్పడుతుంది.

ఈ వ్యాధి రావడానికి నిర్దిష్ట కారణాలేమీ లేవని డాక్టర్ తెలిపారు. ఇది జన్యుపరమైన వ్యాధి, ఇది ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తుందని తెలిపారు. PKD సోకిన వ్యక్తులు కూడా కాలేయం, ప్యాంక్రియాస్‌తో సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రక్తపోటు ఉన్నవారికి పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి..**ఈ వ్యాధి లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తుంటారు.

40 ఏళ్ళు దాటిన తర్వాత శరీరంలో సమస్యలు పెరుగుతాయి. ఆ సమయంలో పీకేడీ లక్షణాలు కనిపిస్తాయి.

**లక్షణాలు ఇవే..**

పొత్తికడుపు పెరగడం, మూత్రంలో రక్తం, నిరంతర వెన్నునొప్పి, తరచుగా మూత్ర విసర్జన.

**ఇలాంటి వారు ప్రమాదంలో పడ్డట్లే..**

ఒక వ్యక్తి కుటుంబంలో PKDతో బాధపడు తున్నట్లయితే, ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీలో తిత్తులు ఏర్పడటంలో ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. సకాలంలో చికిత్స చేస్తే, ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. సరైన సమయంలో చికిత్స పొందడం ద్వారా తిత్తుల సమస్య నయమవుతుంది. కానీ, రోగి దాని గురించి అజాగ్రత్తగా ఉంటే, రాబోయే కొన్నేళ్లలో కిడ్నీ కూడా పాడయ్యే అవకాశం ఉంటుంది.

# మీ డైట్‌లో ఆ పదార్థాలుంటే 60 వయస్సులో కూడా ఎముకలకు పటుత్వం

శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎముకలు బలంగా ఉండటం చాలా అవసరం. సాధారణంగా వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీన మౌతుంటాయి. అయితే కొన్ని పదార్థాలు తీసుకుంటే 60లో కూడా ఎముకలు బలంగా ఉంటాయి..

మెరుగైన ఆరోగ్యం, బాడీ ఫిట్‌నెస్ చాలా అవసరం. ముఖ్యంగా ఎముకలు బలంగా ఉంటే ఆరోగ్యం ఉంటుంది. దీనికి కారణం కాల్షియం లోపం. అందుకే కాల్షియం తగినంతగా లభించే పదార్థాలు తరచూ తీసుకోవాలి. దీనివల్ల ఎముకలు బలంగా మారతాయి.

నువ్వుల్లో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు బలాన్నిస్తాయి. రోజూ వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. అంతేకాకుండా బాడీ పెయిన్స్ వంటివి దూరమౌతాయి. వీటిని ఏ రూపంలోనైనా తీసు కోవచ్చు.

నట్స్, అంజీరలో కాల్షియం, మెగ్నీ షియం, ఫాస్పరస్ ఉంటాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజు వారీ డైట్‌లో వీటిని చేర్చితే మంచి ఫలితాలుంటాయి. ఆకుకూరల్లో చాలా పోషక పదార్థాలుంటాయి. వీటి వల్ల ఎముకలు పటిష్టంగా మారతాయి. తోటకూర, పాలకూరతో పాటు కాలిఫ్లవర్, బ్రోకలీ కూడా ఇందుకు దోహద పడతాయి.



ఇక బీన్స్ సేవించడం ఎముకలకు పటిష్టత ఇస్తుంది. బీన్స్‌లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషక పదార్థాలు మెండుగా ఉన్నాయి. బీన్స్‌ను మీ డైట్‌లో భాగంగా చేసుకుంటే ఎముకలు దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉంటాయి. మీ వయస్సు 60కు చేరినా ఎముకల్లో పటుత్వం తగ్గదు.

# చిటికెడు ఉప్పు వేసిన మంచినీరు ఉదయాన్నే తాగితే ప్రయోజనాలు ఏంటి?

ఏ రూపంలోనైనా నీరు త్రాగడం వలన హైడ్రేటెడ్‌గా ఉండటానికి సహాయ పడుతుంది. కానీ ఉప్పునీరు త్రాగడం వలన సరైన ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను కూడా నిర్వహించడంలో సహాయ పడుతుంది. చిటికెడు ఉప్పు కలిపిన మంచినీరు తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసు కుందాము.

ఉప్పు నీరు జీర్ణక్రియ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. త్రాగునీటికి ఉప్పు కలపడం వల్ల చెమట ద్వారా శరీరం నుండి వ్యర్థాలు బయటకు పంపబడతాయి.

ఉప్పునీరు తాగడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

శ్వాసకోశ సమస్యలను నివారించడంలో ఉప్పు నీరు మేలు చేస్తుంది.

ఉప్పు నీటిని మితంగా తాగడం వల్ల బరువు నిర్వహణలో పరోక్షంగా సహాయపడవచ్చు.

ఈ నీరు విశ్రాంతిని ప్రోత్సహించడంలో, ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.



రక్తపోటు సమస్య వున్నవారు ఉప్పునీరు సేవించరాదు.

## ఎన్నికల తర్వాత విశాఖ నుంచే జగన్ పాలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అందరికీ అందుబాట్లో ఉండే మనిషి వాసుపల్లి గణేష్ కుమార్ అని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అభిప్రాయపడ్డారు. విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో కలిసి సోమవారం 28వ వార్డులో పల్లా అప్పలకొండ, పల్లా దుర్గా సమక్షంలో రాంనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదే విధంగా జీవీఎంసీ 36వ వార్డులో కార్పొరేటర్ మేరీ జోన్స్, రాజు ఆధ్వర్యంలో మేయర్ పూర్ణామార్కెట్, చందు స్వీట్ ప్రాంతాల నుంచి ఇంటింటి ప్రచారం మొదలెట్టారు. 36వ వార్డు ప్రచారానికి విశాఖ దక్షిణ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం బొత్స ఝాన్సీ, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కోలా గురువులుతో కలిసి వాసుపల్లి, మేయర్ మాట్లాడారు. సీఎం జగన్ చొరవతో ఇప్పటికే విశాఖ అన్ని విధాల అభివృద్ధి చెందిందని, ఎన్నికల తర్వాత విశాఖ నుంచే జగన్ పాలన మొదలవుతుందని చెప్పారు. దక్షిణ ఎమ్మెల్యేగా వాసుపల్లి, ఎంపీగా బొత్స ఝాన్సీలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మేయర్ హరి వెంకట కుమారి అభ్యర్థించారు.

# రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే పార్టీలకు, నాయకులకు ఓటు వెయ్యండి

### ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ పిలుపు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే నీతి నిజాయితీ ఉన్న రాజకీయ పార్టీలకే ఓటు వెయ్యాలని,రాష్ట్ర ప్రయోజనాలు, ప్రత్యేక హెూదా, రాష్ట్ర విభజన హామీలు అమలుకు కృషి చేసే నాయకులను మాత్రమే గెలిపించాలని ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ ఓటర్లకు పిలుపునిచ్చారు.డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన కాలంలో బిజెపి పార్టీ ఆంధ్ర రాష్ట్రానికి మేలు కూర్చే విధంగా ప్రత్యేక హెూదా, రాష్ట్ర విభజన హామీలు కచ్చితంగా అమలు చేస్తామని వాగ్దానాలు పలికి, 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. మతతత్వ, విభజించి పాలించు విధానాలతో బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందన్నారు. విభజన హామీలను ఇప్పటివరకు సరిగ్గా నెరవేర్చలేదన్నారు.

విభజన తరువాత కూడా బీజేపీ ప్రభుత్వం తెలుగు ప్రజల మీద విషం చిమ్ముతుందన్నారు. టిడిపి చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కళ్యాణ్, వైకాపా జగన్మోహన్ రెడ్డి ఉత్తరాది గుజరాతి బిజెపి పార్టీకి తమ సొంత ప్రయోజనాల కోసం ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలు మరిచి ప్రత్యేక హెూదా, విభజన హామీ అంశాలు అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి తెచ్చి నోరెత్తి అడగడం లేదన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉన్న పవన్ కళ్యాణ్ ఒక్కడే రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపిని కనీసమైన అడుగుతున్నాడని తెలిపారు. తెలుగు ప్రజలు ఎవరికి బానిసలు కాదని తమ రాష్ట్ర హక్కుల కోసం, ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు



కలిసి పోరాటం చేయాలన్నారు.

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అరకొర కేటాయింపులు కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిందని, విశాఖ మెట్రో రైలు వ్యవస్థకు లక్ష రూపాయలు కేటాయించి, అదే గుజరాతి మెట్రో రైలుకు 9 లక్షల కోట్లు కేటాయించిందన్నారు. ఆంధ్ర రాష్ట్రం పట్ల వివక్షత నిర్లక్ష్యానికి ఇది తార్కాణమన్నారు. బిజెపి నాయకులు కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం, విభజన హామీలు ప్రత్యేక హెూదా కోసం ప్రశ్నించడం లేదన్నారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేస్తుంటే అందరూ చూస్తూ ఊరుకుంటున్నారని, స్టీల్ ప్లాంట్ ను కాపాడడానికి ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాఫ్ట్వేర్ ఎగుమతుల రంగంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి పోయిందన్నారు. ఉపాధి ఉద్యోగాలు లేక ఆంధ్రప్రదేశ్లో అన్ని జిల్లాల్లో చదువుకున్న నిరుద్యోగులు బయట దేశాలకు, ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కుల ఆత్మగౌరవ యాత్ర సందర్భంగా ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన కోసం ఈ యాత్ర తలపెట్టామని తెలిపారు. నీతి, నిజాయితీ గల అభ్యర్థులు ఏ పార్టీ అయినా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు.

విశాఖలో జై భారత్ పార్టీ అభ్యర్థి వీ.వీ లక్ష్మి నారాయణ, జగ్గు నాయుడు, విమల వంటి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యాత్ర విజయవాడ, రాజమండ్రి తిరుపతి తదితర పట్టణాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలను నాయకులను జాగృతం చేస్తున్నామన్నారు.

ఆంధ్ర ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షుడు ప్రొఫెసర్ అప్పలనాయుడు మాట్లాడుతూ హెూదా కోసం ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామన్నారు. డిల్లీలో కూడా ధర్నా చేశామన్నారు. రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపిలు ఎవరూ ప్రత్యేక హెూదా కోసం కేంద్రం మీద ఒత్తిడి తేవడం లేదన్నారు. గతంలో బీజేపీ నేత వెంకయ్య నాయుడు అడిగేవారని, ప్రస్తుతం నేతలకు పదవులు, డబ్బులే ప్రధానం అయ్యిందన్నారు. దీని మూలంగా ఆంధ్ర రాష్ట్రము తీవ్రంగా నష్టం పోతోందన్నారు. ప్రధానికి గుజరాత్ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రాక అభివృద్ధి కుంటుపడిందన్నారు

ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన సమితి ప్రతినిధి పి.బుల్లిరాజు మాట్లాడుతూ గత కాంగ్రెస్, ఇప్పటి బీజేపీ ప్రభుత్వాలు నిరంకుశ వైఖరి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ మతతత్వ పార్టీ అన్నారు. మణిపూర్ మారణకాండ బిజెపి కారణమన్నారు. ఏపికి ప్రత్యేక హెూదా ఇవ్వడం లేదన్నారు.బడుగు వర్గాల విద్యార్థులు మంచి భవిష్యత్ లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సమర్థ నాయకులను ఎన్నుకోవాలని ప్రజలకు పిలిపించారు. రాష్ట్రానికి విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. శ్రామిక యజ్ఞ సంఘటనల ప్రధాన కార్యదర్శి బురాడ యజ్ఞ నారాయణ మాట్లాడుతూ అదానీ అంబానీల వెస్ట్ ఇండియా కంపెనీకి దేశాన్ని బిజెపి ప్రధాని మోడీ తాకట్టు పెట్టారన్నారు. ఈ సమావేశంలో సమితి ప్రతినిధులు శివరాం తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ సెక్రటరీ వృత్తి కి బంగారు భవిత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం శాఖ అంబికా సీ గ్రీన్ హెూటల్ లో కంపెనీ చట్టం పై ఒక్క రోజు సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని విశాఖ ఉక్కు డైరెక్టర్ పర్సనల్ శ్రీ సురేష్ చంద్ర పాండే ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రముఖ అతిథి గా డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ L Sai Sankar పాల్గొన్నారు. అలాగె ఇన్స్టిట్యూట్ అఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయ మండలి సభ్యులు RV రమణ పాల్గన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేష్ చంద్ర పాండే మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ రంగంలో కీలక భూమిక పోషిస్తున్నారు అని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీ సెక్రెటరీలు దేశానికి కావాలి అని పేర్కొన్నారు. డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ L Sai Sankar మాట్లాడుతూ అన్ని కంపెనీలు పైన చాలా బాధ్యత ఉంది అని చెప్పారు. ఇప్పుడు ROC office లో చాలా సమయం కంపెనీలు ఫైల్ చేసే formsనీ పరిశీలించటం లో గడుపుతున్నారు అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మండలి సభ్యులు RV రమణ మాట్లాడుతూ మెంబెర్స్ కి ఇటువంటి సదస్సులు చాలా ఉపయోగ పడతాయి అన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం శాఖ అధ్యక్షులు మనోజ్ పరాఖ్ మరియు సెక్రటరీ M.చలపతి రావు పాల్గొన్నారు. పూర్వ అధ్యక్షులు గీధారన్, కోశాధికారి సురేంద్ర, మరియు కార్యవర్గం సభ్యులు సుబ్బరామన్ పాల్గొన్నారు.

### ప్రజల భూములు కొట్టేసేందుకు జగన్ కుట్రలు: దేవినేని ఉమా

ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై మరోసారి టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ సర్కార్ తీసుకొచ్చిన భూ హక్కు చట్టంపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల భూములు కొట్టేసేందుకు భూ హక్కు చట్టం పేరుతో జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడ్డాయని తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా టైటిల్ పేరిట సర్కార్ వంచన చేస్తోందని విమర్శించారు. హక్కులను హరించడమే కాకుండా న్యాయం కోరే అవకాశం ఉండదన్నారు. ప్రజల వ్యక్తిగత ఆస్తులపై మీ పెత్తనం ఏంటి? అంటూ టీడీపీ నేత మండిపడ్డారు. భూభక్ష పథకంతో వైఎస్ జగన్.. సామాన్యుడిని సర్వం దోచేస్తాడంటూ దేవినేని ఉమా ట్వీట్ చేశారు.

# గవరపాలెం లో హెూరెత్తిన జనసేన





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం పీలా సోమేష్ నాయుడు గారి వీధి , శంకర్ థియేటర్ రోడ్ , గౌరీ సంఘం వీధి ప్రాంతాలలో సోమవారం ఉదయం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గడపగడపకు ప్రచారం ముమ్మురంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ , ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ తనయుడు రుత్విక్ , బుల్లితెర నటులు జెమిని సురేష్ లకు పెద్ద ఎత్తున తీన్మార్ , తప్పుడు గుళ్ళు , కోలాటాలు పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ప్రతి ఇంట మహిళలు కొణతాలకు హారతులు ఇస్తూ మా ఓటు మీకే జనసేనకే అంటూ రామకృష్ణ కి భరోసా ఇచ్చారు. మీ పిల్లలు భవిష్యత్తు బాగుండాలి అన్న మన ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా కూటమి ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి చెందుతామని కనుక మీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు గాజు గ్లాస్ గుర్తుపై అలాగే మన ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బుల్లితెర నటులు జెమినీ సురేష్ గాజు గ్లాసులు చూపిస్తూ గాజు గ్లాసుకి ఓటెయ్యాలి రామకృష్ణను గెలిపించాలి అంటూ ప్రజలకు అభివాదం చేస్తూ గడపగడప ప్రచారంలో జోష్ నింపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీని ఓడించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సోమవారం 84వ వార్డులో పాత 13వ వార్డు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నారని పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని కమలం గుర్తుపై ఓటు వేసి ఘనవిజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ రెడ్డి పాలన పూర్వం తుగ్లక్ పాలనను మైమరిపించిందన్నారు

తుగ్లకును ఆదర్శంగా తీసుకొని ప్రజలపై పన్నుల భారం ప్రతి దానికి వేసేవారని ప్రజలపై చెత్త పన్ను ఇంటి పన్ను ఆర్టీసీ చార్జీలు పదిసార్లు కరెంటు చార్జీలు ప్రతి సంవత్సరం 15% విలువ ఆధారిత ఇంటి పన్ను నిత్యవసరం ధరలు ఇలా పెంచుకుంటూ పోతున్నాడని ఇప్పుడు వైసిపి మేనిఫెస్టోలో అంకెలు గారడీ చేసి మరలా నవరత్నాలు పేరుతో నవ మోసాలు చేయడానికి ముందుకు వస్తున్న జగన్ రెడ్డి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని మాదంశెట్టి నీలబాబు కుప్పిలి జగన్ బొలిశెట్టి శ్రీనివాసరావు కాంద్రేగుల చందుబాబు ప్రజలను కోరారు. మే 13న జరుగుతున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు గ్లాస్ గుర్తుకు కమల%శ% గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిరసపల్లి ఆదిబాబు మడగల శ్రీనివాసరావు కోట్ని రాంబాబు పిళ్ళా తారకేష్ యర్ర సత్యనారాయణ వానపల్లి త్రినాద్ అయిత అప్పలనారాయణ అలంక వెంకటరావు కటకం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి లో జరిగే కూటమి మహిళా సదస్సును విజయవంతం చేయండి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ న స్థానిక పూడిమడక రోడ్డు లో ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్లో డాక్టర్ బెనర్జీ హాస్పిటల్ వద్ద సాయంత్రం 6 గంటలకు మహిళా సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు తెలిపారు. సదస్సుకు అనకాపల్లి పట్టణం, అనకాపల్లి మండలం లో ఉన్న మహిళా సంఘ సభ్యులు అందరూ పాల్గొనేలా తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులు మీ పరిధిలో ఉన్న వార్డుల్లో ఉన్న సంఘాలకు సమాచార అందించి పాల్గొనే విధంగా తెలుగుదేశం వార్డ్ ఇన్చార్జిలు, జనసేన బిజెపి నాయకులు తెలుగు మహిళ నాయకులు విశేషంగా ప్రచారం చేసి సదస్సును విజయవంతం చేయవలసిందిగా వెంకటరావు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పిలా గోవింద సత్యనారాయణ మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జనసేన పట్టణ శాఖ అధ్యక్షులు దూలం గోపి లోకసత్తా రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి బుద్ధ చంద్రావతి ఈ.నాగమణి టౌన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి సిడిఎస్ మాజీ చైర్మన్ కోట్ని ఉమామహేశ్వరి 80 వార్డు ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు 81 మల్ల సురేంద్ర 82 పోలారపు త్రినాథ్ 83 బొద్దపు ప్రసాద్ 84 అవార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పచ్చికోర రాము మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు గంజి సత్య రావు బిజెపి అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారు. విలేకరుల సమావేశంలో నోబెల్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో జనసేన తరఫున నటులు సురేష్, సాగర్‌ల ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సినీ, బుల్లితెర నటులు ,సురేష్,సాగర్ లు ఆదివారం అనకాపల్లి శాసనసభ ఉమ్మడి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ తరపున ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి ల ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యంగా అనకాపల్లి శాసనసభ ఉమ్మడి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ ను,పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ ను గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ ,శాసనసభ అభ్యర్థి కొణతాల రామకృష్ణ లు మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థుల మైన తమ విజయం కోసం సినీ,బుల్లితెర నటులు ,సురేష్,సాగర్ లు మండుటెండలో సైతం ప్రచారం చెయ్యడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు బుద్ధ నాగజగదీష్, పివియన్ మాధవ్, తెలుగుదేశం నాయకులు మల్ల సురేంద్ర, గంటి రవి, గౌరీపతి మాస్టారుతదితరులు పాల్గొన్నారు.

# విజయరామ రాజుపేటలో భరత్‌కు జననీరాజనం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 82 వ వార్డులో కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో ఆదివారం విజయ రామరాజుపేటలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ముందుగా వినాయకుడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయరామరాజుపేట గ్రామ ప్రజలు భరత్ కుమార్ కు పూల వర్షంతో అఖండ స్వాగతం పలికి అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలు కొరకు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. మే 13 జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని అని కోరారు. ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. వైసీపీ



నాయకులు. డాక్టర్ రామ్మూర్తి, పలకా రాము, పలకా రవి, పలకా సత్యనారాయణ, అల్లు త్రినాధ్, ఉగ్గిన నర్సింగరావు, ఉగ్గిన శ్రీను, పలకా వాసు, అప్పికొండ వెంకట్రావు, పసుపులేటి అప్పారావు, ఆడారి శ్రీను, ఆడారి స్వామి, పోలమర శెట్టిమోహన్ రెడ్డి, బొడ్డేడలక్ష్మీనరసింహం, కడిమిశెట్టి సతీష్, చంటి, పల్ల శ్రీని, గైపూర్ రాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం లావిడం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన విజయనగరం లోక్సభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు అక్కడ చిన్న పురిపాకలో ఉన్న చిన్నారులతో కలిసి అల్పా హారం తీసుకుంటూ, ఆ చిన్నారులకు కూడా టిఫిన్ తినిపించారు. ఇది అక్కడున్న వారిని ఆశ్చర్యపరచడమే కాకుండా ఆకట్టుకుంది.

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్)

## షిప్పింగ్ హార్బర్ లో జనసేన పార్టీలోకి భారీ చేరికలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఫిషింగ్ ఆర్బర్ లో శ్రీ గంగా భవాని ఫిషింగ్ హార్బర్ చేపల వేలం దారుల సంక్షేమ సంఘం ,కార్యవర్గం ,గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు ,సెక్రటరీ, క్యాషియర్, జాయింట్ క్యాషియర్ మరియు కార్యవర్గ మొత్తం సభ్యులందరూ జనసేన తీర్థం పుచ్చుకున్నారు .

ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు . కార్యక్రమంలో మత్స్యకారులు తమ సమస్యలను వంశీకృష్ణ గారికి వివరించారు . వేట నిషేధ సంయమలో సుమారు రెండు నెలలు ఉపాధి కోల్పోతున్నప్పటికీ వేటకు వెళ్లే వారికి మాత్రమే మత్స్యకార భరోసా అందుతుందని, ఆ సంపద ను అమ్మి జీవనం సాగించే కుటుంబాలకు మరియు ఆధారపడే వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం మత్స్యకార కార కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని ఆవేదన చెందారు. వంశీ గారు మాట్లాడుతూ కొన్ని రోజులలో రోజులలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అధికారం వచ్చిన వెంటనే తమ సమస్యను పరిష్కరించుటకు ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేసి, అమలు చేసే బాధ్యత తానే తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుంటు నూకరాజు ,అధ్యక్షులు మూగి రాజ్ కుమార్ (రాజా) , వైస్ ప్రెసిడెంట్ జోగి సుధాకర్ , సెక్రెటరీ దుంప ఈశ్వర్ రెడ్డి, చంటి, రాంబాబు ,సతీషు,జోగి శ్రీను, కోలా శ్రీను తో పాటు సుమారు 300 మంది కార్యవర్గ సభ్యులు పార్టీలో చేరారు.

## పరవాడలో మాజీ సర్పంచ్ చుక్కా ఆత్మీయ సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి పరవాడ మాజీ సర్పంచ్ చుక్కా రామునాయుడు తన అనుచరులతో పరవాడలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చుక్క మాట్లాడుతూ ఈసారి జరిగే ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను ఎంపీ అభ్యర్థిగా బూడిముత్యాల నాయుడును భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతి గా ఇవ్వాలని అన్నారు.

పెందుర్తి నియోజకవర్గంలో మూడు మండలాలు ఉండగా పరవాడ మండలములో పరవాడ వైకాపాకు కంచుకోటగా ఉన్న గ్రామం కాబట్టి మంచి మెజార్టీతో గెలిపించుకొని పరవాడ గ్రామంలో ఉన్న మరికొన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందామని, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని తన కార్యకర్తలు సమావేశంలో చుక్కా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోతల అప్పలనాయుడు, వార్డు మెంబర్ చుక్క వెంకటలక్ష్మి రాంబాబు, విశాఖ డైరీ పాల సొసైటీ అధ్యక్షులు పైల మురళి, మాజీ వార్డు మెంబర్లు కర్రీ సూరిబాబు, గండి సన్యాసిరావు, రెడ్డి వెంకు నాయుడు, గండి సన్నీబాబు, పైలా టీవీ అప్పారావు, రొంగలి అప్పలనాయుడు, కర్రీ అప్పలనాయుడు, చుక్క రవి, చుక్క గోపి, నరసింహమూర్తి, పైలనాయుడు బద్రి, గ్యాస్ శ్రీను, ద్వారపూడి శ్రీను, రొంగళి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశలో కూటమి ప్రభుత్వం

### తాళ్లపాలెం మహిళా గర్జనలో కొణతాల





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అనకాపల్లి అసెంబ్లీ జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. తాళ్లపాలెంలో జరిగిన మహిళా గర్జన సభలో కొణతాల మాట్లా డుతూ. ఈ ఎన్ని కలలో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచే యాలన్నారు. వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక ఛాన్స్ అని కనీసం రాజధాని కూడా నిర్మించలేదని రాజధాని నిర్మించలేని రాష్ట్రం దేశంలో ఉన్నది అంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. అక్క చెల్లెమ్మలకు మాట ఇస్తున్నాను పూర్తి మద్యపాన నిషేధం చేసి మీ జీవితాల్లో వెలుగులు నింపుతాను అన్న జగన్మోహన్ రెడ్డి నిషేధం కాదు కదా తిరిగి తనే బినామీ పేర్లతో సారా కంపెనీలను నడుపుతూ ప్రభుత్వం మద్యం దుకాణాలలో అమ్మకాలు జరుపుతూ కోట్లల్లో వ్యాపారం చేస్తున్నాడని అన్నారు. అలాగే మీ పిల్లలకు ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మఒడి పథకం వచ్చేలా చేస్తానన్న వ్యక్తి ఈరోజు ఒక్కరికి మాత్రమే అమలు చేశాడని ఆ ఒక్కరికి కూడా పూర్తిగా ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కార్య క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మన రాష్ట్రం మన అభివృద్ధి దిశలో పయనిస్తామని అలాగే నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కలగాలంటే ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలవాలని సీఎం రమేష్ గెలిస్తేనే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని కేంద్రం నుంచి ఏదైనా పరిశ్రమలు తీసుకురావగలిగిన ఘనత మన ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కి ఉండడంవల్లనే జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ మన అనకాపల్లి ప్రాంతానికి పంపించడం జరిగిందని కనుక ఎమ్మెల్యే అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జగనన్నతోనే పథకాలు, అభివృద్ధి సాధ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నీలిమాంబ అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తారని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్సా ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 36వ వార్డులో కార్పొరేటర్ మేరీ జోన్స్, మాసిపోగురాజు ఆధ్వర్యంలో వాసుపల్లి ఎన్నికల ప్రచారం పూర్ణ మార్కెట్ నుండి ప్రారంభమైంది. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు తో పాటు తదితర ముఖ్య నాయకులు వారితో పాటు కదిలారు. పూర్ణ మార్కెట్ జంక్షన్ నుండి నుండి ఏవీఎన్ కాలేజీ వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. వయా ఏవీఎన్ కాలేజీ రోడ్డు చిన్నరెల్లి వీధి, రెల్లి వీధి వరకు భారీగా కదలి వచ్చిన జనసంద్రంతో ప్రచార ర్యాలీ సాగింది. ఉత్సాహంగా ఉరికెలు వేస్తూ సాగిన యువత, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అంబేద్కర్ వేషధారణలో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ జగనన్న రావాలి మా కుటుంబాలు మళ్లీ సంతోషంగా సాగాలి అంటూ ప్రజల నీరాజనాలు పలుకుతున్నారన్నారు. జగనన్న వస్తే ఐటీ పూర్తిగా అభివృద్ధి, పోర్టు సిటీ నీ స్మార్ట్ సిటీ గా చేసి విశాఖ ను పరిపాలన రాజధానిగా మారుస్తా రన్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పవిత్ర గ్రంథంలో భావించే ప్రజలు కష్టాలు తీర్చే సంక్షేమ పథకాల మేనిఫెస్టో తో వైసీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది అన్నారు. దక్షిణంలోనే కాకుండా ఏడు నియోజకవర్గాల్లో బొత్స ఝాన్సీ గెలుపుతో పాటు విశాఖ వైసిపి కైవసం కాబోతుందని జోష్యం చెప్పారు. అంజుమాన్ మసీదులో వాసుపల్లి నమాజ్ అనంతరం ముస్లిం పెద్దలు ఆయనకి అల్లా రక్ష కట్టి ఆశీర్వచనాలు అందించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంపల గిరిధర్, రామానంద, డాక్టర్ జహీర్ అహ్మద్, రెల్లి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజావల్లి, వార్డు నాయ కులు కంటిముచ్చు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# 84 వ వార్డు లో హెూరెత్తిన భరత్ ఎన్నికల ప్రచారం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కి అనకాపల్లి ప్రజలు సంఘీభావం తెలియజేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 84 వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ నేతృత్వంలో వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం ఘనంగా జరిగింది గొల్ల వీధి మొదలుకొని కరణాల వీధి, ప్రాథమిక బొగ్గారపు వారివీధి లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ప్రచారంలో భాగంగా భరత్ వెంట నడిచేందుకు పెద్ద ఎత్తున జనం తరలివస్తున్నారు ప్రచార స్థలానికి చేరుకోగానే మహిళలు, స్థానిక నాయకులు భరత్ కు ఘన స్వాగతం పలికారు ప్రచారంలో భాగంగా భరత్ గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు గడప గడపలో మహిళలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి భరత్ కు హరతులు పట్టారు మార్గ మధ్యలో ప్రజలను పలకరిస్తూ వారి యోగ క్షేమాలని అడిగి తెలుసుకుని తనను దీవించాలని భరత్ విజ్ఞప్తి చేశారు. విద్యావంతుడైన నన్ను దీవించి ఎమ్మెల్యేగా చేస్తే అనకాపల్లి ని అభివృద్ధి చేస్తానని, ప్రజలందరికి అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కారిస్తానని చెప్పారు.తామంతా మీకు సహకరిస్తామంటూ భరత్ కు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు, మరీ ముఖ్యంగా మహిళలకు చేసినంత మేలు మరే ముఖ్యమంత్రి చేయలేదు అన్నారు.ఎన్నికలలో వైసీపీ విజయం సాధించి, జగన్మోహన్ రెడ్డి ని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు అప్పుడే రాష్ట్రంలో అభివృద్ధి సుస్థిరమవుతుందని ఆయన చెప్పారు. మే 13 న జరగబోయే సార్వాత్రిక ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి గా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గా మలసాల భరత్ కుమార్ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మిన పైడిరాజు , పిల్లల శివ అప్పారావు, చింతలపూడి వాసు, ఆవుపాటి మల్లేష్, శేఖర్, మంత్రి బాబు, కె.పి సతీష్, శ్రీధరాల మనోజ్, గాడి మాధురి నాయుడు, దిమిలి సత్తిబాబు,షఫీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మే 13 పోలింగ్ రోజున సెలవు దినంగా ప్రకటన

### జిల్లా కలెక్టర్ వెల్లడి



**విజయనగరం:** పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలకు పోలింగ్ జరిగే మే 13న సోమవారం నాడు జిల్లాలో స్థానిక సెలవుదినంగా ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు.

ఆరోజు ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులు తమ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు వీలుగా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, 1881 ప్రకారం ఆరోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ మేరకు రాష్ట్రంలో సెలవుదినంగా ప్రకటించేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు దఖలు పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు.

# 37వ వార్డులో జనసేన ఖాళీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజక వర్గంలో 37వ వార్డు నుండి భారీ యువత వైయస్సార్సీపీలో చేరికలతో ఆ ప్రాంతం జనసేన ఖాళీ అయిందని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ సమక్షంలో సీనియర్ న్యాయవాది, వైసిపి నాయకులు గంపల గిరిధర్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి పైగా యువతకు మత్స్యకారులకు వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ మీ కష్టంలో ఫోన్ కాదు దూరంలో ఉంటానని అన్నారు. ఎండైనా వానైనా టెంట్ వేసుకొని ప్రజా దర్బారుతో అందుబాటులో ఉండే మీలో ఒకడు మీ వాసుపల్లి నీ, ఎంపీగా బొత్స ఝాన్సీ నీ అత్యధిక మెజార్టీ తీసుకొచ్చే బాధ్యత యువత అందరూ తీసుకోవాలని కోరారు. గంపల గిరిధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పథకాలు, దక్షిణంలో వాసుపల్లి పాలన కు చాలా క్రేజ్ ఉందన్నారు. దానికి కారణం పేదలంటే వెనక ముందు లేకుండా సాయం చేసే గొప్ప వ్యక్తులని కొనియాడారు. అటువంటి రియల్ హీరోస్ వెంట మనమంతా ఉండాలన్నారు. జనసేన నాయకులు ఉమ్మడి చిన్నారావుతో పాటు వైసీపీలో చేరిన జి గిరి, ప్రశాంత్ గౌతం, విద్యార్థులు మత్స్యకారులు యువత, నూతన ఓటర్లు ఉన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**విజయనగరం:** నగరంలోని పూల్‌బాగ్ ప్రాంతంలో వున్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకు 2024-25 సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.దయానంద తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశంకోరే బాలబాలికలు వినికిడి లోపం ఉన్నట్టు సదరం సర్టిఫికేటు, జనన, కుల ధ్రువపత్రం, పాఠశాల బదిలీ సర్టిఫికేట్‌లతో పాటు రైస్ కార్డు లేదా రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్ పాస్‌పుస్తకం మొదటి పేజీ జిరాక్సు ప్రతితో పాఠశాలలో సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మూగ చెవిటి బాల, బాలికలు యీ పాఠశాలలో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. యీ పాఠశాలలో 1వ తరగతిలో చేరేందుకు 6 నుండి 8 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు. టి.సి.ఆధారంగా అన్ని తరగతుల్లో ప్రవేశం వుంటుందన్నారు.

యీ పాఠశాలలో చేరే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, హాస్టల్ సౌకర్యంలో భాగంగా భోజన వసతి సౌకర్యాలు, కాస్మెటిక్స్, వినికిడి యంత్రం, 4 జతల బట్టలు(యూనిఫాం), దుప్పట్లు, ట్రంకుపెట్టె, ప్లేటు-గ్లాసు, బూట్లు, సాక్సులు, టై, బెల్టు, మొదలైనవి ప్రభుత్వం ద్వారానే అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో ప్రవేశానికి ఎలాంటి ప్రవేశ రుసుంలేదని, డొనేషన్లు లేవని పేర్కొన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, కంప్యూటర్ విద్య, డిజిటల్ క్లాస్ రూం మొదలైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. యీ పాఠశాలలో చేరేందుకు ఆసక్తికలవారు 9000013640, 9440437629 మొబైల్ నెంబర్లలో సంప్రదించి యీ పాఠశాలలో ప్రవేశంకోసం మరింత సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులతో సమావేశమైన కిమిడి కళా వెంకట్రావు



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** చీపురుపల్లి నియోజకవర్గం, చీపురుపల్లి మండలం చిన్న నడిపిల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకొని, రాబోయే మన ఎన్డీయే ప్రభుత్వం వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చి,మీ యొక్క అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు వేసి అత్యధిక మెజార్టీతో మమ్మల్ని గెలిపించాలని కోరిన చీపురుపల్లి నియోజకవర్గ NDA కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకటరావు.

# వైసీపీలోకి చేరిన కొణతాల అనుచరులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి ,అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సమక్షంలో అనకాపల్లి జనసేన పార్టీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అనుచరులు బుద్ధ శ్రీనివాసరావు, ఎండి జిలాని, గోలి వెంకటరావు వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమిలో కార్యకర్తలకు నాయకులకు విలువలేదని, విలువలేని చోట గౌరవం ఉండదని తెలుసుకొని జనసేన పార్టీని విడిచి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు మెచ్చి వైసీపీ లోకి రావడం జరిగిందని చెప్పారు రానున్న ఎన్నికల్లో భరత్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మలసాల కిషోర్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి,కలగా గున్నయ్య నాయుడు,బీశెట్టి జగన్, తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీ నుండి భారీగా జనసేనలోకి చేరికలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ ,పెందుర్తి నియోజకవర్గం కూటమి జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, పెందుర్తి నియోజకవర్గం ఇన్ చార్జి గండి బాబ్జీ సమక్షంలో అనకాపల్లి జిల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు అధ్వర్యంలో ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన 40 మత్స్యకార కుటుంబాలు వైసిపి నుండి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

పార్టీలో చేరిన వారు బొంది కోటేశ్వరరావు ,బొంది మహేష్ ,బొంది పెంటయ్య ,మైలపల్లి బంగారు రాజు ,మైలపల్లి పోలరాజు ,మైలపల్లి ముత్యాలు ,మైలపల్లి మసేను ,కోవిరి తాతయ్య, కోవిరి అంకుల్ ,కోవిరి ముత్యాలు ,అర్జిల్లి నూకరాజు ,అర్జిల్లి సూరిబాబు, అర్జిల్లి చంద్రయ్య ,చింతకాయల బంగారు రాజు ,సూరాడ చంద్రయ్య ,సూరాడ దుర్గారావు ,సూరాడ దేముడు ,సూరాడ మహేష్ ,సూరాడ ఎర్రయ్య ,చింతకాయల ముత్యాలు ,కోవిరి నరేష్ ,అర్జిల్లి ఎర్రయ్య ,కోవిరి సోములు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 కోట్ల విలువైన కుక్కర్లపంపిణీకి పార్టీగుర్తుతో కూపన్లు




వైకాపా గుర్తుతో తయారుచేసిన కుక్కర్ కూపన్లు

**విజయవాడ:** ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు తాయిలాలు ఎరవేసిన వైకాపా.. ప్రస్తుతం ఓటర్లకు నేరుగా బహుమతులు పంచేందుకు సిద్ధమైంది. కుక్కర్ల పంపిణీకి పార్టీ గుర్తుతో కూపన్లు ముద్రిస్తూ, సీ విజిల్ యాప్‌నకు అందిన ఫిర్యాదుతో దొరికిపోయింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్‌సింగ్‌నగర్‌లోని లక్కీ క్వాలిటీ ప్రింటర్స్‌లో పెద్ద మొత్తంలో కుక్కర్లు ప్యాకింగ్ చేసి ఉన్నాయని సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు వచ్చింది. ఫ్లైయింగ్ స్క్వాడ్-9 అధికారి డి.రవిచంద్ర సూర్యకుమార్ సిబ్బందితో వెళ్లి తనిఖీలు చేపట్టారు. ఎక్కడా వస్తువులు కనిపించలేదు. కానీ ప్రెషర్ కుక్కర్, ఫ్యాన్ గుర్తున్న షీట్లు 5,250 దొరికాయి. ఒక్కో షీట్‌లో 24 కూపన్లున్నాయి. దీనిపై రవిచంద్ర పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేశారు.

పోలీసులు తనిఖీ చేయగా మొత్తం 1,26,000 కూపన్లు దొరికాయి. కుక్కర్లు దొరక్కపోవడంతో వాటిని రహస్య ప్రదేశంలో దాచారా? లేక దుకాణాల గోదాముల్లో నిల్వ చేశారా అన్న కోణాల్లో పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఓటర్లు ఈ కూపన్లను పట్టుకెళ్లి కుక్కర్లు తెచ్చుకునేలా ప్రణాళిక వేసినట్లు తెలుస్తోంది. ఇటీవల వాలంటీర్లకు వైకాపా నాయకులు ఒక్కోటి రూ.800 విలువ చేసే కుక్కర్లు పంచారు. తాజా కూపన్లలోనూ అలాంటి చిత్రాలే ముద్రించారు. ఈ లెక్కన 1.26 లక్షల కుక్కర్ల వ్యయం రూ.10 కోట్లపైనే ఉంటుంది. అంతమొత్తంలో వస్తువులను దుకాణాల్లో ఉంచడం అసాధ్యమని, అవి ఎక్కడ దాచారో తేల్చాల్సి ఉందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

# ఎమ్మెల్యే చొరవతోనే పేదవారి సొంతింటి కళ నెరవేరింది

## టిడ్కో సముదాయంలో వైసిపి ఎన్నికల ప్రచారం





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు(కన్నబాబు)ను, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడులను భారీ మెజారిటీతో గెలిపించాలంటూ మున్సిపాలిటీ 17వ వార్డు శ్రీ రామ్ నగర్ కాలనీలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలో ఎంపీపీ బోదెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా, 17వ వార్డు కౌన్సిలర్ పడాల శ్రీను కావ్యలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాలలో సీఎం జగన్ మోహన్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఆదాయం సమకూరనప్పటికి పేదలు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బంది పడకూడదనే దృఢ నిశ్చయంతో నిరాటంకంగా సంక్షేమ పథకాలను కూడా అమలు చేశారన్నారు. గత ప్రభుత్వ హాయాంలో యలమంచిలి పట్టణంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన టిడ్కో గృహాలను, యలమంచిలి నుంచి అనకాపల్లి రైల్వే ఫ్లై ఓవర్ ను మొక్కవోని దీక్షతో ఎలాగైనా తన హయాంలో పూర్తి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కన్నబాబు పూర్తి చేశారన్నారు. పేద వారికి సొంతింటి కళ నెరవేరడం అనేది మాటలు కాదని అలాంటి సొంతింటి కళను నెరవేర్చిన సీఎం జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి యువి రమణమూర్తి రాజుకు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను వేసి గెలిపించాలని కోరారు. అనంతరం టిడ్కో ఇళ్ల వద్ద గల సమస్యలను నాయకులు తెలియజేయగా స్పందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా టిడ్కో ఇళ్ళ వద్ద ఏర్పడిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంభందిత అధికారులను కోరగా సోమవారం మున్సిపల్ కమీషనర్ కె.ఎస్.కొండలరావు టిడ్కో గృహాలను సందర్శించి, ఇక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకున్న ఆయన వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు, నాయకులు పిల్లా త్రినాథ్(డాక్టర్), సియాద్రి శ్రీను,జోగా రమణ,నర్సింగరావు, డబ్బీరు రవి,టిడ్కో గృహ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి మేనిఫెస్టోలో దళితులకు మళ్లీ తీవ్ర అన్యాయం

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో చూస్తే దళితుల పై కపట ప్రేమ జగన్ నిజస్వరూపం బయట పడిందని, దళితులకు మళ్లీ తీవ్ర అన్యాయం జరిగిందని వైకాపా దళిత నాయుకుడు జాతీయ దళిత హక్కుల పోరాట కమిటీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు ఈరుగుల లక్ష్మీప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల దళితుల అభ్యున్నతికి కోసం పెద్ద పీట వేస్తున్నామని నా ఎస్సీ/ నా ఎస్టీ అని గొప్పలు చెప్పుకునే వైసిపి ప్రభుత్వం నేడు సీఎం జగన్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఎస్సీ/ ఎస్టీ లకు దళితులకు అస్సలు చోటే లేదని ఎన్నికల ప్రచారం లో నా ఎస్సి/నా ఎస్టి /అని మాట్లాడే నైతిక హక్కు సీఎం జగన్ కు వైసిపి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. సామాజికంగా కుల వృత్తి లేకుండా జీవనం సాగిస్తున్నా ఎస్సీ /ఎస్టీ దళితులకు మేనిఫెస్టో లో ప్రత్యేకంగా ఒక్క పథకం కూడా ప్రణాళికలో పొంది పరచకపోవడం చాలా దురదృష్టకరమని వైసిపి ప్రభుత్వంలో రద్దయిన ఎస్సీ ఎస్టీ 20 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని మేనిఫెస్టో లో కనీసం ప్రస్తావించకపోవడం చాలా దురదృష్టకరమని లక్ష్మీప్రసాద్ వైసిపి ప్రభుత్వం పై మండి పడ్డారు,ఎస్సీ కార్పొరేషన్ రుణ విధానం మేనిఫెస్టోలో ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఎస్సీ/ఎస్టీ/ కార్పొరేషన్ రుణ సదుపాయాలను శాశ్వతంగా సమాధి కట్టిన వైసిపి ప్రభుత్వమని,గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ /ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై చట్టబద్ధత కల్పించి జివో ఇస్తే దానిని అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల వినియోగం పై కనీసం ఊసే లేదన్నారు ఎస్సీ కార్పొరేషన్ రుణ పథకాలకు శాశ్వతంగా వైసిపి మేనిఫెస్టో సమాధి కట్టేసిందని దుయ్య బట్టారు.


అన్యాక్రాంతం ఆయిన దళితుల అసైండ్ భూములకు రక్షణ ప్రణాళిక ప్రకటించని సీఎం గా చరిత్రలో జగన్ ఉండిపోతారని ఆయన పేర్కొన్నారు, ఉచిత విద్యుత్ కు ఒక్క యూనిట్ కూడా కనీసం పెంచలేదని ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు అస్సలు చోటు లేకుండా చేసిందని వచ్చే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఎస్సీ ఎస్టీ కుటుంబాలు ఓటర్లను దూరం చేసుకొని తద్వారా సీఎం జగన్ వైసిపి ప్రభుత్వం ఓటమి పతనానికి నాంది పలుకుతుందని లక్ష్మీప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

# జనసేన పార్టీలోకి చేరికలు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో జెడ్. చింతువా గ్రామానికి చెందిన ఎంపిటిసి చేపల భోగిలక్ష్మి, ఆమె భర్త చేపల వెంకటరమణ, తండ్రి ఎరిపల్లి సత్యనారాయణలు, మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు చెల్లూరి పార్వతి, ఎరిపల్లి సత్యవతి,గోసల నాగమణి, ఎరిపల్లి లక్ష్మి,లోవపాలెం గ్రామానికి చెందిన ఎరిపల్లి గోవతల్లి,చెల్లూరి బన్నీ తదితరులు తమ అనుచర కుటుంబాలతో కలిసి నాడు ఎన్డీయే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. అనంతరం ఆయన స్వయం గా వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో డిసీసీబి మాజీ డైరెక్టర్ గనగళ్ల వివేక్, జనసేన రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర,జెడ్ చింతువ తెదేపా మాజీ ఎంపీటీసీ మైలపల్లి దేముడు, రాంబిల్లి పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షుడు కలిదిండి రఘు,చెల్లూరి కొండబాబు, తెదేపా నేత చోడిపల్లి గంగరాజు,రాజు, సత్తిబాబు, సూరాడ వెంకన్న, గిరిరాజు, సీతపాలెం బుజ్జి,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ తీరానికి విలాసవంతమైన నౌక



విశాఖ పోర్టు క్రూయిజ్ టెర్మినల్ వద్ద 'ది వరల్డ్' నౌక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రఖ్యాత అంతర్జాతీయ క్రూయిజ్ నౌక 'ది వరల్డ్' ఆదివారం విశాఖ పోర్టుకు చేరుకుంది. పోర్టు అధికారులు నౌకలో వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. అందులోని విదేశీయులు స్థానిక కళాకారులతో సంప్రదాయ నృత్యాలు చేశారు. పోర్టు ఛైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ.. "విలాసవంతమైన 'ది వరల్డ్' క్రూయిజ్ నౌక విశాఖ పోర్టులోని అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌లో బెర్తింగ్ అయ్యింది. తూర్పు తీరంలో అంతర్జాతీయ క్రూయిజ్ నౌకలకు విశాఖపట్నం క్రూయిజ్ టెర్మినల్‌ను గమ్యస్థానంగా మారుస్తాం. ఈ టెర్మినల్‌ను రూ.96 కోట్లతో ప్రపంచంలోనే ప్రత్యేకమైన క్రూయిజ్ నౌకల రాకపోకలకు అనువుగా నిర్మించాం. 'ది వరల్డ్' నౌకలో వచ్చిన విదేశీయులకు నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలను చూపిస్తాం' అని తెలిపారు.

# పలు రైళ్ల రద్దు.. కొన్నింటి గమ్యాల కుదింపు

**రైల్వేస్టేషన్:** కొరాపుట్-రాయగడ సెక్షన్‌లో భద్రతాపరమైన పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు మరికొన్నింటి గమ్యాలు కుదించినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

ఈ నెల 29, మే 3, 6 తేదీల్లో విశాఖ-కొరాపుట్(18512), ఈ నెల 30, మే 4, 7 తేదీల్లో కొరాపుట్-విశాఖ (18511) బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఏప్రిల్ 28 నుంచి మే 8 వరకు విశాఖ-కొరాపుట్(08546), ఏప్రిల్ 28 నుంచి మే 9 వరకు కొరాపుట్-విశాఖ(08545) రైళ్లు రాయగడ వరకు నడుస్తాయి. తిరుగు ప్రయాణంలో రాయగడ నుంచి బయలుదేరుతాయి.

ఈ నెల 28న ఉదయం 10.15 గంటలకు బయలు దేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూర్-జాషిది (22305) ఎక్స్‌ప్రెస్ 29న ఉదయం 6.45 గంటలకు బయలు దేరేలా మార్పు చేశారు.

# వ్యూహాలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో ములకలాపల్లి గ్రామంలో ఉన్న మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు సోమవారం నుంచి మే 5 వరకు మైహోమ్ గ్రూప్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతుల చేతుల మీదుగా జరగనున్న శ్రీ శ్రీ శ్రీ వ్యూహాలక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 12 వ పుష్కర బ్రహ్మోత్సవాలు మొదటి రోజైన సోమవారం నాడు సాయంత్రం గం.6:30లకు యాగశాల ప్రవేశంతో ప్రారంభమైనట్లు ఫ్యాక్టరీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వి.హెచ్.చౌదరి తెలియజేశారు.

# కార్మికులు వడగాల్పులకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి

**విజయనగరం:** ప్రస్తుత వేసవిలో తమ పరిశ్రమలు, వ్యాపారాలు, నిర్మాణ, వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులు వడగాల్పులకు గురికాకుండా ఆయా సంస్థల యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కార్మికశాఖ ఉప కమిషనర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ముఖ్యంగా ఆరుబయట పనిచేసే కార్మికుల రక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ ఆదేశాలు జారీ అయినట్లు పేర్కొన్నారు.

ఎండ తీవ్రత ఎక్కువగా వున్న రోజుల్లో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య బయట వేడి వాతావరణంలో పనిచేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో సరిపడేలా తాగునీరు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు వడగాల్పులు తగలకుండా ఉండేవిధంగా సదరు సంస్థల యజమానులు తగు చర్యలు తీసుకోవాల్సి వుందన్నారు. పనిప్రదేశంలో తాగునీరు, ఓ.ఆర్.ఎస్, ఐ.వి.ఫ్లూయిడ్స్ మొదలైన తక్షణ ఉపశమన, ప్రథమ చికిత్స మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పనివారు వడగాల్పులకు గురికాకుండా తగు షెల్టర్‌లు ఏర్పాటు చేసుకోవాలి. వడదెబ్బకు గురికాకుండా ఎలా పనిచేసుకోవాలి, వడదెబ్బ తగిలినపుడు ఎటువంటి తక్షణ ప్రథమ చికిత్స చేసుకోవాలో పనివారికి తగిన అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాలు జారీచేసినట్లు పేర్కొన్నారు.

# గురుదక్షిణగా కారు



పూర్వ విద్యార్థులు అందజేసిన కారుతో జేమ్స్ దంపతులు

**చిలకలూరిపేట:** జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా స్ఫూర్తి నింపిన గురువుకు శిష్యులు రూ.12లక్షల విలువైన కారును బహుమతిగా అందజేశారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో బండి జేమ్స్ చిత్రలేఖనం ఉపాధ్యాయుడు. గతంలో అనంతపురం జిల్లాలోని లేపాక్షి నవోదయ, నెల్లూరు జిల్లా నవోదయలో బోధించి, 2016 నుంచి మద్దిరాల నవోదయలో పనిచేస్తున్నారు. ఏప్రిల్ 30తో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని సత్కరించి గురుదక్షిణ ఇవ్వాలని లేపాక్షి నవోదయ పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఆదివారం మద్దిరాల నవోదయలో సన్మానోత్సవం ఏర్పాటు చేసి... కార్యక్రమం మధ్యలో ఓ కారు తెచ్చి జేమ్స్ దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు, అధ్యాపకులు బి.ఆదినారాయణ, లేపాక్షి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వేమనారాయణ, సంయుక్త కార్యదర్శి రాజారెడ్డి, సభ్యులు జేమ్స్ దంపతులను సత్కరించారు.

# కోనసీమ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి

**అమలాపురం:** కోనసీమ జిల్లా అమలాపురం గ్రామీణ మండలం భట్నవిల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీ, ఆటో ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన కొల్లాబొత్తుల నవీన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకునేందుకు 8 మందితో ఆటోలో యానాం వెళ్లారు. వేడుకల అనంతరం పాశర్లపూడికి తిరిగి వస్తుండగా చేపల లోడుతో వస్తున్న లారీ, వీరి వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురికి తీవ్రగాయాలు కాగా.. ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో కోనసీమ జిల్లా నగరం గ్రామానికి చెందిన సాపే నవీన్, కొల్లాబత్తుల జతిన్, పి.గన్నవరం మండలానికి చెందిన పల్లూరి అజయ్, మామిడికుదురు మండలం పాసర్లపూడి గ్రామానికి చెందిన నల్లి నవీన్ కుమార్ ఉన్నారు.

# కంచి విశ్వ విద్యాలయం ప్రవేశాలకు అపూర్వ ఆదరణ





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ చంద్రశేఖర విశ్వ మహా విద్యాలయం ఉప కులపతి గుళ్ళపల్లి శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం విశాఖ నగరంలోని శంకర మఠం లో జరిగిన విద్యార్థుల ప్రవేశాల అవగాహన కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. సుమారు 300మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ తరగతులలోను, ఇంజనీరింగ్ విద్య లోనూ ప్రవేశాలు పొందారు. విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ చీఫ్ కన్వీనర్ యామిజాల నరసింహమూర్తి స్వాగతం తో ఉదయం కార్యక్రమం ప్రారంభమైంది. ఆచార్య సార్వభౌమ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి ముఖ్య అతిథిగా హాజరై కంచి విశ్వ విద్యాలయం ప్రాశస్త్యాన్ని వివరించారు. భారత సంప్రదాయ విధానం ద్వారా ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్య బోధించే ఏకైక విశ్వ విద్యాలయంగా కంచి విశ్వ మహా విద్యాలయం పేరుగాంచిందని ఆయన కొనియాడారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన లేజర్ ప్రదర్శన ద్వారా విశ్వ మహా విద్యాలయం యొక్క ప్రాంగణం, సౌకర్యాలు, బోధనా విధానాలు, క్రీడా ప్రాంగణం వగైరాలను ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు వివరించారు.

సాయంత్రం జరిగిన సభకు శంకర మఠం అధ్యక్షుడు డాక్టర్ రవిరాజు అధ్యక్షత వహించారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులు అందరికీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి వారు విశ్వ విద్యాలయాన్ని నిర్వహిస్తున్నారని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మఠం కార్యదర్శి అచ్యుత రామయ్య, కోశాధికారి నరసింహమూర్తి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# నాగబాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరిన యువ నాయకుడు గంటి రవికుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నాగబాబు సమక్షంలో ఈ నెల 24 న జనసేన పార్టీలో చేరినట్లు అనకాపల్లికి చెందిన యువ నాయకుడు గంటి రవికుమార్ తెలిపారు.శనివారం విశాఖలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు, నిబద్ధత, సిద్ధాంతాలు ఉన్న గొప్ప నాయకుడన్నారు. రాజధాని, ప్రత్యేక హోదా, అమరావతి రైతులు, రైల్వే జోన్ కోసం పదేళ్లుగా పవన్ కళ్యాణ్ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఎటువంటి స్వార్థ ప్రయోజనం లేకుండా అయన చేస్తున్న పోరాటాలు నచ్చే జనసేనలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బు,కులం చుట్టు రాజకీయాలు తిరుగుతున్నాయన్నారు. పవన్ కళ్యాణ్ రాకతో నిజాయతీ,నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు అర్థం తెలిసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ఒక వారధిగా నిలుస్తున్నారని కొనియాడారు.జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి అధికారంలోకి రావడం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. అభివృద్ధి తో కూడిన సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ తో కలిసి రాజకీయాల్లో ప్రయాణించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేస్తానని గంటి రవికుమార్ తెలిపారు.

# రాష్ట్రం లోనే విలక్షణమైనది భీమిలి నియోజక వర్గం

● 1951 నియోజక వర్గం ఏర్పాటు ● 1952 నుండి 2019 వరకు 11సార్లు ఎన్నికలు ● 6సార్లు తెలుగుదేశం కైవసం ● భీమిలి కంచుకోటగా తెలుగుదేశం గుర్తింపు





భీమిలి తొలి ఎం ఎల్ ఏ కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం లోనే విలక్షమైన, విజ్ఞత కలిగిన ఓటర్లతో భీమిలి నియోజక వర్గం గుర్తింపు పొందింది.రాష్ట్రం లో అతి పెద్ద నియోజజవర్గం భీమిలి లో మొత్తం ఓటర్లు 3లక్షల 63 వేల 013మంది వీరిలో పురుషులు 1లక్ష 78 వేల 090స్త్రీలు 1లక్ష 84 వేల 908 మంది ఇతరులు 15 మంది వీరిలో మహిళలే అధికం. 1951 లో ఏర్పాటైన భీమిలి నియోజకవర్గం లో 1952 లో తొలి శాశన సభ ఎన్నిక జరిగింది.

**గెలుపొందిన ఎంఎల్ఏలు:** తొలి ఎంఎల్ఏగా కలిగొట్ల సూర్య నారాయణ నాయుడు(స్వతంత్ర అభ్యర్థి): 1952 లో జరిగిన తొలి శాశన సభ ఎన్నికలో స్థానికుడు అయిన (భీమిలి చిన్నబజారు) మున్సిపల్ మాజీ చైర్మన్ కలిగొట్ల సూర్య నారాయణ నాయుడు( కాపు)స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి ప్రత్యర్థి అభ్యర్థులపై 994 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు. అప్పట్లో ఆయన మున్సిపల్ చైర్మన్‌గా భీమిలికి చేసిన సేవలే గుర్తింపు నిచ్చి గెలుపు పొందేలా చేసాయి. ఆలా తొలి సారిగా(1952-55) స్థానికుడు ఎం ఎల్ ఏ అయ్యారు. (2) 1956-59 నియోజకవర్గంలో అలమండకు చెందిన గొట్టుముక్కల జగన్నాథ రాజు ( క్షత్రియ, ప్రజా సోషలిస్ట్ పార్టీ, స్థానికులు) (3) 1960-71 విజయనగరంకు చెందిన సంస్థానాధీశులు పివిజి రాజు( టీడీపీ కి చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజు తండ్రి) (క్షత్రియ కాంగ్రెస్ పార్టీ), (4) 1972-78 పద్మనాభం మండలం పాండ్రంగి కి చెందిన రాజాసాగి సూర్యనారాయణ రాజు( క్షత్రియ, రెడ్డి కాంగ్రెస్ పార్టీ స్థానికులు) (5) 1979-82 భీమిలి మండలం మజ్జివలస కు చెందిన దాట్ల జగన్నాథ రాజు( క్షత్రియ, కాంగ్రెస్, స్థానికు లు) (6) 1983-85 విజయ నగరం కు చెందిన పి ఆనంద గజపతి రాజు( అశోక్ గజపతిరాజు సోదరులు, క్షత్రియ), (తెలుగుదేశం తొలి ఎం ఎల్ ఏ) (7) 1986- 2003 ( వరుసగా 4 సార్లు) పద్మనాభం మండలం పాండ్రంగికి చెందిన ఆర్ఎస్‌డిపి అప్పల నర్సింహ రాజు ( క్షత్రియ, తెలుగుదేశం పార్టీ) 4సార్లు వరుసగా టీడీపీ తరుపున గెలుపొంది చరిత్ర సృష్టించడం తో భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కి కంచుకోట గా మారింది.(8) 2004-09 అడవివరం కు చెందిన కర్రి సీతారాం (కాపు, కాంగ్రెస్ పార్టీ) 241 ఓట్ల మెజార్టీ తో తెలుగుదేశం అభ్యర్థి ఆర్ ఎస్ డి పి అప్పలనర్సింహరాజు పై గెలుపొంది మొదటి సారిగా రాజుల ప్రాబల్యానికి చెక్ పెట్టారు.(9) 2009-14 ముత్తం శెట్టి శ్రీనివాసరావు( అవంతి శ్రీనివాసరావు (ప్రజారాజ్యం) పార్టీ (కాపు, స్థానికేతరులు), (10) 2014-19 గంటా శ్రీనివాసరావు (తెలుగుదేశం పార్టీ) (కాపు, స్థానికేతరులు) (11) ముత్తం శెట్టి శ్రీనివాసరావు( అవంతి శ్రీనివాసరావు, (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ) కాపు, స్థానికేతరులు) ఎం ఎల్ ఏ లుగా గెలుపొందారు. మొత్తం 11 సార్లు జరిగిన ఎన్నికలలో 6సార్లు క్షత్రియులు, 5 సార్లు కాపు సామాజిక వర్గం కు చెందిన వారు గెలుపొందారు. 6 సార్లు తెలుగుదేశం, ఒక సారి స్వతంత్ర అభ్యర్థులు గెలు పొందారు. 1952 నుండి 2019 వరకు జరిగిన ఎన్నికల లో వరుసగా 1986 నుండి 2003 వరకు గెలుపొందిన తెలుగుదేశం కు చెందిన ఆర్ ఎస్ డి పి అప్పల నర్సింహరాజు చరిత్ర సృష్టించారు.

**2024 ఎన్నిక :** 2024 మే 13 న జరగనున్న శాశన సభ ఎన్నిక విలక్షణ మైనది, ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఇక్కడ రెండు సార్లు గెలిచి మూడవ సారి బరిలో నిలిచినా వై ఎస్ఆర్ సిపి కి చెందిన ముత్తం శెట్టి శ్రీనివాసరావు కు అలాగే తెలుగుదేశం పార్టీ కి చెందిన గంటా శ్రీనివాసరావు 2014 లో గెలిచి రెండవసారి కూటమి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు.

**ఒకప్పుడు సహచరులు, నేడు రాజకీయ ప్రత్యర్థులు :** 2009 లో ఆవిర్భవించిన ప్రజారాజ్యం పార్టీ లో పార్టీ అధినేత చిరంజీవి తో సన్నహితంగా ఉన్న గంటా శ్రీనివాసరావు ప్రజారాజ్యం పార్టీ లోకి చేరి గుర్తింపు పొందారు. అనంతరం నేటి భీమిలి ఎం ఎల్ ఏ అవంతి శ్రీనివాసరావు ను ప్రజారాజ్యం పార్టీ లోకి గంటా శ్రీనివాసరావు చేర్పించి సహచరలుగా మారారు. కాని నేడు దానికి విరుద్ధంగా ఆ ఇరువురు ప్రధాన రాజకీయ పక్షాల ప్రత్యార్థులయి భీమిలి బరిలో నిల్చొని తమ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# ప్లాంట్ రక్షణకై ఇండియా కూటమిని గెలిపించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకై ఇండియా కూటమిని గెలిపించండి అని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ కోరారు. నేడు ఉక్కు నగరం స్టీల్ సిఐటియు కార్యాలయంలో స్టీల్ వర్కర్ ప్రత్యేక సంచికను ఇండియా కూటమి మరియు స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ రక్షణకై ప్రతి రాజకీయ పార్టీ తమ మేనిఫెస్టో లో స్పష్టం చేయాలని కోరుతూ నేటి వరకు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఇంతవరకు చేసిన ఉద్యమంలో మాటలకే పరిమితమైన ప్రతి రాజకీయ పార్టీ చేతలలో తమ విశ్వసనీయతను ప్రదర్శించలేదని ఆయన వివరించారు. కానీ నేడు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ కూటమి తమ మేనిఫెస్టో ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షిస్తామని తెలిపారు. వారికి మద్దతు పలుకుతూ స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ పోరాటాన్ని ఉధృతం చేయడం సిద్ధం కావాలని ఆయన అభ్యర్థించారు.

గాజువాక సిపిఎం పార్టీ అభ్యర్థి ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ సిపిఎం పార్టీగా ఈ ఉద్యమానికి పూర్తి సహకారాన్ని సహాయాన్ని అందించడంలో ముందు పీఠిన ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కనుక ఉక్కు కార్మికుల ఓట్లు అడిగే నైతిక హక్కు నాకు ఉందని ఆయన అన్నారు. ఉక్కు కార్మికుల గళాన్ని రాష్ట్ర అసెంబ్లీలో వినిపించడానికి సిద్ధంగా ఉన్నానని, కనుక నన్ను ఆశీర్వదించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పి సత్యారెడ్డి మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని ప్రజల వద్దకు మరింత చేరువు చేసే విధంగా "ఉక్కు సత్యాగ్రహం" అనే చిత్రాన్ని నిర్మించి ఈ పోరాటానికి నా వంతు సహకారాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాబోయే ఎన్నికల్లో విశాఖ ఉక్కు అంశాన్ని ప్రజా పోరాటాల ద్వారా ప్రశ్నించాలని ఆయన కోరారు. కనుక ప్రజలు ఉక్కు కార్మిక వర్గం నా అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్టీల్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్పొరేట్ కు లక్షల కోట్లు నజరానాగా సమర్పించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. నేటి రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు రాష్ట్రంలోని మాంగనీస్, క్వార్జ్ మైన్ మరియు సారిపల్లి వద్ద గల ఇసకను రెన్యువల్ చేయకుండా జాప్యం చేస్తోందని ఆయన వివరించారు. కనుక గాజువాక నియోజకవర్గ ప్రజలు మరియు విశాఖ ఉక్కు కార్మిక వర్గం కార్మిక నేతలకు మద్దతు నిలవాలని ఆయన కోరారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మరియు స్టీల్ ప్లాంట్ కు సృష్టిస్తున్న ఆర్థిక ఇబ్బందులకు తాళలేక తీవ్ర అసంతృప్తికి గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బాయిలర్ కోల్ ఒప్పందాన్ని విస్మరించి కేవలం నామమాత్రంగానే అందిస్తున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్తు సరఫరా చేసిన స్థాయి నుంచి విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసే పరిస్థితిని సృష్టిస్తున్నారని ఆయన వివరించారు. ఆ భారాన్ని కార్మికులపై మోపుతూ ఆర్థికంగా దెబ్బతీస్తోందని ఆయన అన్నారు. ఈ అష్టదిగ్బంధనానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రజలు ఆలోచించి తమ ఓటు హక్కుతో ప్రతిఘటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేష్, పెందుర్తి కాంగ్రెస్ అభ్యర్థి భగత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రామకృష్ణ, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు వైటి దాస్, ఎన్ రామారావు, పి శ్రీనివాసరాజు, తాండ్ర కనకరాజు, రాజబాబు, వర్మ, జె ముత్యాలు, సిహెచ్ సన్యాసిరావు, కర్రి ప్రకాష్, రామ్ కుమార్, పరంధామయ్య, శ్రీనివాస్ స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు,వి ప్రసాద్, పుల్లారావు, మరిడయ్య, నీలకంఠం, గంగాధర్, నర్సింగరావు, సూర్యనారాయణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి కి లోతుగడ్డ పంచాయతీ లో ఘనస్వాగతం పలికిన గిరిజనులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి మండలం లోతు గడ్డ పంచాయతీ బెన్నవరం, ధోమలగొంది, చైట్రెయి, గ్రామంల్లో పాడేరు అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి కి గిరిజన సాంప్రదాయ నృత్యాలు దిమ్సా తో ప్రతీ గ్రామంలో ఘన స్వాగతం పలికారు ,ఆమె స్వయంగా దిమ్సా నృత్యం చేసి వారితో మమేకమై దిమ్సా వేశారు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలుపు కోరుతూ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి టీడీపీ గుర్తు సైకిల్ గుర్తుకు,అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత కు బిజెపి గుర్తు కమలం గుర్తుకు ఓటు వేయాలని గిడ్డి ఈశ్వరి అభ్యర్థించారు ,ఈ సందర్భంగా ఆమె ఎన్డీయే ఉమ్మడి పాడేరు అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి ప్రచారం లో చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలను వివరించారు.

నిరుద్యో గులకు 3000 రూ భృతి, మహిళలు కు 1500 నెలకు అమ్మఒడి పథకం ద్వారా ప్రతీ ఒక్క బిడ్డకు ఎంత మంది ఉన్నా వారికి 15000 రూ చొప్పున ఇస్తామని చెప్పారు, ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు ,కోవిడ్ నుండి మరో 5 ఏళ్ల పాటు గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచితంగా బియ్యాన్ని సరఫరా చేస్తున్నాము అని అందరికీ ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా ప్రతీ ఇంటికి 2,30,000 లక్షల రూపాయల మంజూరు చేస్తున్నారు అని,గిరిజన ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి కుళాయి లు వేస్తున్నారు అని ఉపాది హామీ పథకం కింద ప్రతీ ఒక్కరూ కు పని కల్పించే దిశగా జన్ ధన్ బ్యాంకు ఖాతా తెరచి బ్యాంకులు ద్వారా ఉపాధిహామీ నిదులు ఇస్తున్నారు ప్రధానమంత్రి అని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు, వచ్చే నెల మే 13 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు, పార్లమెంటు అభ్యర్థి కి బీజేపీ కి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నేత పాండు రంగ స్వామి మాట్లాడుతూ బిజెపి ,టీడీపీ జనసేన ఉమ్మడి నాయకత్వంలో చంద్రబాబు నాయుడు సీఎం గా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా ఎన్నుకోవడానికి మనం అసెంబ్లీ కి సైకిల్ గుర్తుకు, పార్లమెంట్ కి కొత్తపల్లి గీత గారి గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గిడ్డి ఈశ్వరి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించండి అని కోరారు, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణ రావు, బీజేపీ, జనసేన మండల అధ్యక్షులు ఎంపీటీసీలు,లోతు గడ్డ సర్పంచ్ సునిల్, బీజేపీ మహిళా నేతలు లకే స్వాతి,రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షు రాలు విజయ లక్ష్మి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిటి రాజు,తదితరులు హాజరయ్యారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు గిడ్డి ఈశ్వరి కి మంగళ హారతులు తో దిమ్సా నృత్యం తో ఘనస్వాగతం పలికారు. పలువురు యువకులు, మహిళలు గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు.

# కొణతాల గెలుపు కోసం జెమినీ సురేష్ ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎన్టీఆర్ కాలనీలో కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ సీఎం రమేష్ గెలుపు కోసం సినీ బుల్లితెర నటుడు జెమిని సురేష్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ 23వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి కార్యదర్శి బుద్ధ ఈశ్వరరావు జనసేన నాయకులు సూరిశెట్టి రాముడు కొణతాల రాముడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెమినీ సురేష్ విచ్చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంచివాడు,సౌమ్యుడు అయినటువంటి కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్ గెలిపించుకుంటే అనకాపల్లి అభివృద్ధి పథంలో నిలుస్తుందని, కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు మీకు నేరుగా అందుతాయని జెమిని సురేష్ బొడ్డేడ మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో రాపేటి సత్యనారాయణ బుద్ధ ,కిల్లంపల్లి కుమార్ శరగడం శంకర్, బుద్ధ మనోహర్, విల్లూరి ప్రసాద్ ద్రాక్షారపు భాస్కరరావు, బుద్ధ అయ్యప్ప ప్రసాద్, కొణతాల బుజ్జి మహిళలు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 82472 17279, 97040 12820, 94937 77390 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676